https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక




తెలుగు రాష్ట్రాలకు చల్లని కబురు.. హైదరాబాద్‌ను తాకిన నైరుతి

02 లో..

సంపుటి: 13 | సంచిక: 278 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 10

ఆంధ్రప్రదేశ్ Published from Andhra pradesh & Telangana మంగళవారం, జూన్ 16, 2026



- కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ నిర్ధారణ
- మెడికల్ కాలేజీ ఐసియూలో చికిత్స
- వైద్యశాఖను అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- కేరళలో వైరస్ భయంతో అప్రమత్తం అయిన తమిళనాడు

## కేరళలో నిఫా వైరస్ కలకలం

**తిరువనంతపురం,జూన్15(ప్రజా ప్రతిభ):** దక్షిణ భారత రాష్ట్రాల్లో మరోసారి నిఫా వైరస్ భయం నెలకొంది. కేరళలోని కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో రాష్ట్ర యంత్రాంగం అత్యవసర చర్యలు చేపట్టింది. కోజికోడ్ లోని రమణట్టుకర మున్సిపాలిటీ పరిధికి చెందిన 43 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం కోజికోడ్ మెడికల్ కాలేజ్

మిగతా 2లో..



## ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం

- ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్
- ఒప్పందాన్ని స్వాగతించిన ప్రపంచ దేశాలు

**వాషింగ్టన్,జూన్15(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర పడింది. అమెరికా-ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. మూడు నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తంచేశాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి

మిగతా 2లో..

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి

- ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం
- లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు
- హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ
- ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్న ఆంధ్రప్రదేశ్
- ఎపిని సందర్శించండి.. పెట్టుబడులు పెట్టండి
- సింగపూర్‌లో ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ



**అమరావతి,జూన్15(ప్రజా ప్రతిభ):** ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని.. లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. హార్టికల్చర్‌పై లక్ష కోట్లు ఇన్వెస్ట్ చేయబోతున్నామని.. ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్నామని వివరించారు.

సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిరోజు పర్యటనలో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై గ్రూప్‌తో చర్చలు జరిపారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఆహార ఉత్పత్తులకు వాల్యూఎడిషన్ ద్వారా ఎగుమతులకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏపీలో అపార అవకాశాలు ఉన్నాయని... ప్రొడక్షన్‌లో కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు. 'ఏపీని సందర్శించండి. రాష్ట్రంలో ఉన్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టండి' అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గూగుల్ క్లౌడ్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై ఇరువురి మధ్య చర్చకు వచ్చింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని సీఎం కోరారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తిమంతం చేసేందుకు ఆధునిక క్లౌడ్ సాంకేతికతల వినియోగంపై చర్చించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ విజయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న సంజీవని ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

## సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చంద్రబాబు భేటీ

- టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, ఎఐపై చర్చ
- దాదాపు 30 నిముషాల పాటు ప్రధానితో బాబు భేటీ



**అమరావతి,జూన్15(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పెట్టుబడులు, సాంకేతిక రంగ సహకారం, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి కీలక అంశాలపైసిఎం చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధికి అవసరమైన టెక్నాలజీ, సెమీ కండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో సహకారం అందించాలని సీఎం చంద్రబాబు సింగపూర్ ప్రధానిని కోరారు. ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో సుమారు 30 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో ముఖ్యంగా సెమీకండక్టర్ తయారీ ఎకోసిస్టమ్ అభివృద్ధి, నైపుణ్యాల పెంపు అంశాల్లో సింగపూర్ మద్దతు

మిగతా 2లో..



## రాష్ట్ర శ్రేయస్సు కోరుతూ.. సతీసమేతంగా 'రుద్రాభిషేకం' నిర్వహించిన మంత్రి నారా లోకేశ్

**అమరావతి, జూన్ 15 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్‌లోని తన నివాసంలో సతీమణి నారా బ్రాహ్మణితో కలిసి 'మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం' క్రతువును అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు.

### వేద మంత్రాల నడుమ శాస్త్రోక్త క్రతువు

ప్రముఖ వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణలు, జయజయ ధ్వానాల నడుమ ఈ విశిష్ట పూజా కార్యక్రమం సంప్రదాయబద్ధంగా సాగింది.

**మహాన్యాస పూర్వక అభిషేకం:** పరమశివునికి ఎంతో ప్రీతిపాత్రమైన ఏకాదశ రుద్రాభిషేకాన్ని లోకేశ్ దంపతులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**మంగళ హారతులు:** అభిషేకానంతరం

మిగతా 2లో..

- మోడీ అడుగుజాడల్లో పవన్ కల్యాణ్ జాతీయవాదం
- జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం సభలో నేతలు



## నేషన్ ఫస్ట్ లక్ష్యంతో జనసేన అడుగులు

**న్యూఢిల్లీ,జూన్15(ప్రజా ప్రతిభ):** ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ సురక్షితమైన, బలమైన దేశంగా ఎదిగిందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఢల్లీ సభలో ఆయన మాట్లాడుతూ.. డిజిటలైజేషన్, ఆర్థిక అభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. మోడీ అడుగుజాడల్లో పవన్ కల్యాణ్ జాతీయవాద దిశగా ప్రయాణిస్తున్నారని తెలిపారు.

మిగతా 2లో..

## ఢిల్లీ మెడలు వంచుతామంటారు.. ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు

- రాజధాని వేదికగా ప్రాంతీయ నేతలకు పవన్ కల్యాణ్ చురకలు
- అధికారం కోసం పార్టీ పెట్టలేదు.. దేశ సమగ్రతే జనసేన లక్ష్యం
- 'జనసేన ప్రస్థానం' సభలో జనసేనాని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, జూన్ 15 (ప్రజా ప్రతిభ):** "ఢిల్లీకి వచ్చి కేంద్రం మెడలు వంచుతామని సొంత రాష్ట్రాల్లో ప్రగల్భాలు పలికే నాయకులు.. ఇక్కడికి రాగానే పూర్తిగా మౌనంగా ఉండిపోతారు" అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'జనసేన ప్రస్థానం – జాతీయ సమగ్రత కోసం' ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాంతీయ విద్వేషాలతో రాజకీయం చేసే నేతలపై ఆయన తనదైన శైలిలో చురకలు అంటించారు. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభలో పవన్ కల్యాణ్ జాతీయ రాజకీయాలు, దేశ భద్రత, తెలంగాణ విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు.

### అధికారం కోసం కాదు.. దేశం కోసం!

తాను కేవలం పదవులు, అధికార పీఠాలను దక్కించుకోవాలనే స్వార్థంతో జనసేన పార్టీని స్థాపించలేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

"జనసేన ముఖ్య లక్ష్యం దేశ సమగ్రతను, జాతీయ సమైక్యతను కాపాడటమే. ఈ 12 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చూశాం. కొన్ని రాజకీయ పార్టీలు కేవలం తమ ఉనికిని కాపాడుకోవడం కోసం, ఓట్ల రాజకీయం కోసం దేశ సమగ్రతను సైతం పణంగా పెడుతున్నాయి. అలాంటి శక్తులకు జనసేన ఎప్పటికీ లొంగదు. దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రతి తరానికి అందించడమే మా బాధ్యత."

భారత రాజ్యాంగం పుట్టిన చోటు, దేశ రక్షణకు మరియు భద్రతకు ప్రధాన కేంద్రం కాబట్టే.. జాతీయ సమగ్రతపై మాట్లాడేందుకు

మిగతా 2లో..



## దేశంలోనే అతిపెద్దది మద్యం కుంభకోణం

- ఇందులో 50మందికి పైగా ముద్దాయిలు
- జగన్ ప్రధాన సూత్రధారి అంటూ మంత్రి రవీంద్ర విమర్శలు

**అమరావతి,జూన్15(ప్రజా ప్రతిభ):** ఏపీ లిక్కర్ స్కాం భారతదేశంలోనే అతిపెద్ద కుంభకోణమని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. ఈ కుంభకోణంలో 50 మందికి పైగా ముద్దాయిలు ఉన్నారని తెలిపారు. మద్యం

మిగతా 2లో..

## హోంమంత్రి అనితపై వ్యాఖ్యలు దారుణం

- గుడివాడ తక్షణం క్షమాపణలు చెప్పాల్సిందే
- టిడిపి ఎపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు డిమాండ్



**విశాఖపట్నం,జూన్15(ప్రజా ప్రతిభ):** మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనితపై అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు మహిళా లోకాన్ని అవమానించేలా ఉన్నాయని ధ్వజమెత్తారు.

సోమవారం విశాఖపట్నం వేదికగా పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఒక మహిళా మంత్రిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దూషణలకు దిగడం వైసీపీ సంస్కారహీన, దివాళా కోరు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా అమర్‌నాథ్ వ్యాఖ్యలు ఉన్నాయని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహించారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ నేతల మాటల్లో మహిళల పట్ల గౌరవం, బాధ్యత పూర్తిగా లోపించాయని మండిపడ్డారు. గుడివాడ అమర్‌నాథ్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మహిళల గౌరవం, ఆత్మాభిమా నాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. వైసీపీ నేతల విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని హితవు పలికారు. హోంమంత్రి అనితపై గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అలంకరణ అనేది ఆడవాళ్లకు ఆభరణమని అలాంటి అలంకరణపై అమర్‌నాథ్ వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పుకొచ్చారు. ఒక దళిత మహిళా కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగిన అనిత తీరుని మనం స్ఫూర్తిగా

మిగతా 2లో..



## దేశీయ మార్కెట్లో మళ్లీ పెరిగిన పసిడి, వెండి ధరలు

- పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో అంతర్జాతీయంగా పెరిగిన గిరాకీ
- హైదరాబాద్‌లో రూ. 1.55 లక్షలు దాటిన 10 గ్రాముల మేలిమి బంగారం
- రూ. 2.57 లక్షల మార్కును చేరిన కిలో వెండి ధర

**బిజినెస్ డెస్క్, జూన్ 15 (ప్రజా ప్రతిభ):** దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. గతవారంతో పోలిస్తే పసిడి, వెండి ధరలు తిరిగి భారీగా

మిగతా 2లో..

- మాజీ మంత్రి సాకె శైలజానాథ్ డిమాండ్
- రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌పై వైయస్‌ఆర్‌సిపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాయలసీమ లిఫ్ట్ సాధన కమిటీ సమావేశం
- సమావేశానికి కమిటీ సభ్యులు శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి హాజరయ్యారు.



## రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే

**తాడేపల్లి,జూన్ 15 (ప్రజా ప్రతిభ):** గ్రేటర్ రాయలసీమ ప్రజల నీటి అవసరాలను గుర్తించి ఇప్పటికైనా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తక్షణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వైయస్‌ఆర్‌సిపీ రాయలసీమ నాయకులు డిమాండ్ చేశారు. వైయస్‌ఆర్‌సిపీ కేంద్ర కార్యాలయంలో రాయలసీమ లిఫ్టుపై పార్టీ రాయలసీమ లిఫ్ట్ సాధన కమిటీ సమావేశం జరిగింది. కమిటీ కన్వీనర్ సాకే శైలజానాథ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీమ ప్రాజెక్టులపై చంద్రబాబు నిర్లక్ష్యం:** ఒక రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే రాయలసీమ లిఫ్టు పూర్తవుతుందని తెలిసినా, సీఎం చంద్రబాబు తన వ్యక్తిగత స్వార్థం కోసం ప్రాజెక్టును పక్కన పెట్టడం హేయం. అమరావతి కోసం రాయలసీమ భవిష్యత్తును చంద్రబాబు

మిగతా 2లో..

## కేరళలో నిఫా వైరస్ కలకలం

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రిలోని ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. పూణెలిలోని జాతీయ వైరాలజీ సంస్థ నుంచి వైరస్ నిర్ధారణ నివేదిక అందిన వెంటనే కేరళ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేసింది. వైద్య నిపుణుల సూచనల మేరకు బాధితుడికి మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్సను కూడా ప్రారంభించారు. బాధితుడితో ఇటీవల సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించేందుకు అధికారులు విస్తృత స్థాయిలో కాంటాక్ట్ ట్రేసింగ్ నిర్వహించారు. మొత్తం 87 మందిని పర్యవేక్షణ జాబితాలో చేర్చారు. వీరిలో 58 మంది ఆరోగ్య సిబ్బంది, 14 మంది కుటుంబ సభ్యులు, ఐదుగురు స్నేహితులు ఉన్నారు. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ముందస్తు జాగ్రత్తగా క్వారంటైన్‌లో ఉంచారు. అయితే, ప్రస్తుతం పర్యవేక్షణలో ఉన్న ఎవరికీ వైరస్ లక్షణాలు కనిపించలేదని, ఇప్పటివరకు సేకరించిన నమూనాల పరీక్ష ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వైరస్ సమాజంలో విస్తరించిన సూచనలు లేవని, అందువల్ల ప్రస్తుతం కంటైన్‌మెంట్ జోన్లు ప్రకటించే అవసరం లేదని అధికారులు తెలిపారు. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం నిపుణుల బృందం కూడా కోజికోడ్ కు చేరుకుంది. కేరళలో నిఫా కేసు వెలుగులోకి రావడంతో పొరుగు రాష్ట్రం తమిళనాడు కూడా అప్రమత్తమైంది. కేరళతో సరిహద్దు కలిగిన నీలగిరి, కోయంబత్తూర్, తేని, కన్యాకుమారి, కడలూరు జిల్లాల్లో ఆరోగ్య శాఖలను సిద్ధంగా ఉంచింది. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ తదితర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించి కేరళ నుంచి వచ్చే ప్రయాణికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచుతున్నారు. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించ కుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణా టక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతా లైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు నిఫా వైరస్ వ్యాప్తికి అనుకూల కాలంగా భావిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గబ్బిలాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. గబ్బిలాలు లేదా పక్షులు కొరికిన పండ్లను తినకూడదు. పెంపుడు జంతువులను తాకిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి.ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు.

## దేశీయ మార్కెట్లో మళ్లీ పెరిగిన పసిడి, వెండి ధరలు

మొదటిపేజీ తరువాయి..

పుంజుకున్నాయి. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు కొంత మేర చల్లారడం, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు దిగిరావడం, అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ బలోపేతం కావడం వంటి సానుకూల పరిణామాలు ఈ లోహాల ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### హైదరాబాద్ విపణిలో ధరల జోరు

సోమవారం హైదరాబాద్ స్పాట్ మార్కెట్లో ధరల ట్రెండ్ పరిశీలిస్తే:

24 క్యారెట్ల బంగారం: 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 1,55,490 పలుకుతోంది. గతవారం ఒకానొక దశలో పసిడి ధర రూ. 1,50,000 మార్కు కంటే దిగువకు పడిపోయినప్పటికీ, తాజా గిరాకీతో మళ్లీ పుంజుకుంది.

వెండి ధర: పసిడి బాటలోనే వెండి సైతం పరుగులు పెడుతోంది. మార్కెట్లో కేజీ వెండి ధర ఏకంగా రూ. 2.57 లక్షల మార్కును చేరింది.

**అంతర్జాతీయ మార్కెట్లోనూ అదే బాట:** భారతీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ విపణిలోనూ పసిడి, వెండికి డిమాండ్ గట్టిగా పెరిగింది. గ్లోబల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,323 డాలర్లకు చేరింది. గతవారం ఒక దశలో ఇది దాదాపు 4,000 డాలర్ల స్థాయికి పడిపోయిన సంగతి తెలిసిందే. అదేవిధంగా అంతర్జాతీయంగా ఔన్సు వెండి ధర 70.38 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

**కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడింగ్ సరళి:** మరోవైపు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ లోనూ ఫ్యూచర్స్ ట్రేడింగ్ భారీ లాభాలతో కొనసాగుతోంది. ప్రస్తుతం గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ. 1,53,258 వద్ద కొనసాగుతుండగా, సిల్వర్ ఫ్యూచర్స్ ధర కేజీ రూ. 2,52,383 గా ట్రేడ్ అవుతోంది. రానున్న రోజుల్లో అంతర్జాతీయ పరిణామాలను బట్టి ఈ ధరల్లో మరింత హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

- స్వాగతిస్తూ ఎక్స్ వేదికగా మోడీ ప్రకటన

**న్యూఢిల్లీ,జూన్15((ప్రజా ప్రతిభ):** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్వాగతించారు. ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ అంగీకారానికి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో దేశాల్లో ప్రాణనష్టం వాటిల్లింది. ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా, ఇరాన్ అంగీకారం కుదుర్చుకోవడం స్వాగతించే విషయం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన అంశాల పైనా సానుకూల చర్చలు జరుగుతాయని విశ్వసిస్తున్నాం అని మోదీ రాసుకొచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది. దీనిపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న ఇరుదేశాలు సంతకాలు చేయనున్నాయి. హర్మూజ్‌లో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఈ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ చమురుపై ఆంక్షలు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

## దేశంలోనే అతిపెద్దది మద్యం కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

కుంభకోణంలో సూత్రదారులెవ్వరూ తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఇందులో ప్రధాన దోషి జగన్ అంటూ వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతి వేదికగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. జగన్ నేతృత్వంలో జరిగిన అక్రమాల్లో మరిన్ని అసలు వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. ఈడీ కూడా దీనిపై విచారణ చేపట్టడంతో కొత్త పేర్లు కూడా బయటకు వస్తాయని తెలిపారు. అస్తవ్యస్త విధానాలతో ఎక్సైజ్ శాఖను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వ విధానాలతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు ఎక్సైజ్ ఆదాయం గణనీయంగా పడిపోయిందని మండిపడ్డారు. సొంత బ్రాండ్ల ప్రమోషన్ కోసం నాణ్యమైన బ్రాండ్లను తొక్కేశారని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు లేకుండా పారదర్శకత దెబ్బతీశారని ÷ర్ అయ్యారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన ఎక్సైజ్ పాలసీ ద్వారా వ్యవస్థను సరి చేశామని స్పష్టం చేశారు.

మద్యం అక్రమాలపై సిట్ విచారణ పారదర్శకంగా జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్న మద్యం పాలసీపై మాజీ మంత్రి జోగిరమేశ్ నేతృత్వంలో వైసీపీ నేతలు చెడ్డపేరు తీసుకురావాలని చూసి అడ్డంగా దొరికిపోయారని ఆగ్రహించారు. 13రకాల పరీక్షల తర్వాతే నాణ్యమైన మద్యాన్ని బయటకు పంపుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు చల్లని కబురు..

## హైదరాబాద్‌ను తాకిన నైరుతి

- మరో 4-5 రోజుల్లో ఏపీ, తెలంగాణల్లో పూర్తిస్థాయి విస్తరణ
- ఐఎండీ వెల్లడి.. వర్షాలకు అనుకూల పరిస్థితులు
- రైతాంగంలో ఆనందం.. ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం




**హైదరాబాద్, జూన్ 15 (ప్రజా ప్రతిభ):** తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లని కబురు చెప్పింది. మండిపోతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను తాకాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు మరో నాలుగు నుంచి ఐదు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మిగిలిన ప్రాంతాలన్నింటికీ పూర్తిస్థాయిలో విస్తరించనున్నాయని ఐఎండీ ప్రకటించింది.

### భద్రాద్రి, కళింగపట్నం వరకు విస్తరణ

ఆదివారం విడుదల చేసిన వాతావరణ నివేదిక ప్రకారం, రుతుపవనాల ఉత్తర సరిహద్దు మహారాష్ట్రలోని హర్నై, సోలాపూర్ మీదుగా ప్రయాణిస్తూ తెలంగాణలోని హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వరకు చేరుకుంది. అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కళింగపట్నం మీదుగా ఒడిశాలోని పారాదీప్, బరిపద, జార్ఖండ్‌లోని ధన్‌బాద్, బిహార్‌లోని ముజఫర్‌పూర్ వరకు విస్తరించినట్లు ఐఎండీ వెల్లడించింది.

### వర్షాలకు అనుకూల పరిస్థితులు

ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. రానున్న 4-5 రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మిగిలిన ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బిహార్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### రైతాంగంలో హర్షం

రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు క్రమంగా పెరిగే అవకాశముంది. దీంతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్న రైతాంగంలో ఆనందం నెలకొంది. మరోవైపు తీవ్ర ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు కూడా ఉపశమనం లభించనుంది. అధికారికంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు, సామాన్య ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

"హైదరాబాద్‌ను తాకిన నైరుతి.. తెలుగు రాష్ట్రాల్లో వర్షాల సందడి ప్రారంభం"

# ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

నెలకొనాలని ఆకాంక్షించాయి. నెలల తరబడి ఉత్కంఠ రేపిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా స్వాగతించాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అంతర్జాతీయ ఆర్థిక రంగానికి ఊరటని చ్చేందుకు ఈ ఒప్పందం ఒక అద్భుతమైన దౌత్యపరమైన మలుపు అని ప్రపంచ దేశాల నేతలు అభివర్ణించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఈ చారిత్రాత్మక ఒప్పందానికి పాకిస్థాన్ ప్రధానంగా మధ్యవర్తిత్వం వహించగా.. ఖతార్, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు దీనిపై హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందం పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! ప్రపంచ నౌకలారా, మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి. ఆయిల్ ప్రవహించనివ్వండి!' అని ట్రంప్ ఉత్సాహంగా ట్వీట్ చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. ఈ డీల్‌తో హర్మూజ్ జలసంధిలో ఇకపై నౌకల రవాణా నిరాటంకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే అన్ని చర్యలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్రెయిన్-రష్యా కూడా శాంతి ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం అని మంత్రిత్వ శాఖల అంతర్గత సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరంగా చారిత్రక డీల్ జరగడం అభినందనీయం. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి. పశ్చిమాసియా మరింత సురక్షితంగా ఉంటుంది. ఈ ఒప్పందాన్ని కృతనిశ్చయంతో అమలుచేయడం అత్యావశ్యకం అని జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అభిప్రాయపడ్డారు. ఇరాన్-అమెరికా డీల్ శుభపరిణామం. ఈ ఒప్పందాన్ని వీలైనంత వేగంగా అమల్లోకి తీసుకురావాలి. హర్మూజ్ జలసంధిని త్వరగా, భేషరతుగా తెరవాలి. ఎలాంటి ఆంక్షలు, టోల్స్ లేకుండా నౌకల రవాణాను పునరుద్ధరించాలి. అప్పుడే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలం. ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణులకు సంబంధించిన ఆందోళనలను కూడా ఈ డీల్ పరిష్కరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అన్నారు. ఇరాన్-అమెరికా ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు డీల్ కోసం మధ్యవర్తిత్వం చేసిన దేశాలకు అభినందనలు. ఇప్పుడు అందరి దృష్టి ఈ ఒప్పందం అమలుపైనే ఉంది. హర్మూజ్‌ను శాశ్వతంగా తెరవడంతో పాటు నౌకల భద్రతకు సంబంధించిన సాంకేతిక అంశాల్లో మద్దతిచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సుస్థిరశాంతికే మా ప్రథమ ప్రాధాన్యం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దన్న మా వైఖరి ఇప్పటికీ స్థిరంగా ఉందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తెలిపారు. ఈ ఒప్పందాన్ని యావత్ ప్రపంచం కోరుకుంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వానికి మార్గం సుగమం చేస్తాయని ఆశిస్తున్నా. మరికొన్ని రోజుల్లో ఈ ఒప్పందంపై సంతకాలు జరగనున్న వేళ.. ప్రస్తుతానికి ఇరుపక్షాలు రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండాలని కోరుతున్నా. దీనికి మధ్యవర్తిత్వం వహించిన దేశాలకు అభినందనలు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా దౌత్య పరిష్కారాలకు మేం నిరంతరం మద్దతు ఇస్తాం తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ అభిప్రాయపడ్డారు.

# సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చంద్రబాబు భేటీ

మొదటిపేజీ తరువాయి..

అవసరమని వివరించారు. అమరావతి సహా రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో అర్బన్ గవర్నెన్స్, నగర ప్రణాళిక, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వామ్యం కావాలని సీఎం కోరారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సింగపూర్ ప్రధాని ప్రత్యేక ఆసక్తి చూపించారు. విద్యా సంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాల గురించి లారెన్స్




వాంగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో అమరావతి ప్రపంచ స్థాయి నివాసయోగ్య నగరాల సరసన నిలుస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్య రంగం అభివృద్ధి, జనాభా నిర్వహణకు సంబంధించిన చర్యలను కూడా వివరించారు. వ్యవసాయ రంగంపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయం చేస్తున్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. రాష్ట్రంలోని ఉద్యానవన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమాణాల సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక అవకాశాలను మరింత విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్, సింగపూర్ కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రం 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గుదల, అందుబాటు గృహ నిర్మాణం, శిశువులు, చిన్నారుల సంరక్షణ వంటి సామాజిక అంశాలపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. సేవల రంగం తరహాలోనే తయారీ, సరఫరా గొలుసు (సప్లై చైన్) రంగాలు కూడా భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ఇద్దరు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్-సింగపూర్ సంబంధాలు మరింత బలోపేతం కావడంతో పాటు పెట్టుబడులు, సాంకేతిక సహకారం, పట్టణాభివృద్ధి, వ్యవసాయ ఎగుమతుల రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని ఇరువురు నేతలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా సింగపూర్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చంద్రబాబు ఓ పోస్టు పెట్టారు. తనకు, తన బృందానికి ఆత్మీయ స్వాగతం పలికిన తెలుగు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి చూపించిన ప్రేమాభిమానాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు.

# నేషన్ ఫస్ట్ లక్ష్యంతో జనసేన అడుగులు

మొదటిపేజీ తరువాయి..

మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, రాజకీయాలు జాతి నిర్మాణం కోసం ఉండాలని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారని చెప్పారు. కులం, మతం, ప్రాంతీయత పేరుతో ప్రజలను విభజించడం కాకుండా దేశ ప్రజలందరినీ ఏకం చేయడమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు వినియోగించుకునే స్వేచ్ఛ ఉండాలని అన్నారు.

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జనసేన పార్టీకి దేశ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. పార్టీ కంటే దేశం, ప్రజల భద్రత, సంక్షేమమే ముఖ్యమనే సిద్ధాంతంతో జనసేన ముందుకు సాగుతోందన్నారు. భారతదేశ వైవిధ్యమే దేశ బలమని, ఆ భావనను బలోపేతం చేయడమే ఈ సమావేశం ఉద్దేశమని చెప్పారు. జనసేన ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ, జనసేన బలమైన సిద్ధాంతాలపై నిర్మితమైన పార్టీ అని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ పార్టీని ఏడు ప్రధాన సిద్ధాంతాల ఆధారంగా ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం, దేశభక్తి, జాతీయ సమైక్యత వంటి అంశాలు జనసేనకు మూల సూత్రాలని వివరించారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం రాజకీయాల్లో అధికారం కోసం పోటీ ఎక్కువగా కనిపిస్తున్న సమయంలో దేశం ఎలా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో పనిచేసే నాయకులు అరుదుగా ఉంటారని అన్నారు. అలాంటి నాయకత్వానికి పవన్ కల్యాణ్ నిదర్శనమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, పెట్టుబడుల సాధనలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఇక, సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, దేశ సమైక్యతకు ముప్పు కలిగించే విభజనవాద శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో దేశ ప్రజలందరినీ ఏకం చేసే దిశగా పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు తెలిపారు.




## ఢిల్లీ మెడలు వంచుతామంటారు.. ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీని వేదికగా ఎంచుకున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. కేవలం ప్రాంతీయ వాదంతో కాకుండా, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

### తెలంగాణ ఏర్పాటును నేనెప్పుడూ వ్యతిరేకించలేదు!

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై తనపై వస్తున్న విమర్శలకు పవన్ కల్యాణ్ గట్టిగా సమాధానమిచ్చారు.

**విభజన తీరుపైనే ఆవేదన:** తాను తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని ఎన్నడూ వ్యతిరేకించలేదని, అయితే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విభజించిన 'దుర్మార్గపు తీరు'పైనే తన ఆవేదన అని స్పష్టం చేశారు.

**ఆరని గాయాలు:** కాంగ్రెస్ చేసిన అనాలోచిత విభజన వల్లే రెండు రాష్ట్రాల మధ్య నేటికీ అసంతృప్తి, అశాంతి నెలకొన్నాయని.. ఆస్తుల పంపకాలు, నీటి వివాదాలు లాంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకుండా కొనసాగుతున్నాయని మండిపడ్డారు.

### సమైక్య స్ఫూర్తితో ముందుకే..


మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితుల మధ్య కూడా జనసేన తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు. భవిష్యత్తులో దేశ రక్షణకు, తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా జనసేన శ్రేణులు ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర శ్రేయస్సు కోరుతూ.. సతీసమేతంగా 'రుద్రాభిషేకం' నిర్వహించిన మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి..

శివలింగానికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక మంగళ హారతులు ఇచ్చారు.

**వేదాశీర్వచనం:** పూజా కార్యక్రమం ముగిసిన అనంతరం వేద పండితులు మంత్రి దంపతులకు మంత్రపుష్పాలతో ఆశీర్వచనాలు



అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు.

### ప్రజల సంక్షేమమే సంకల్పం!

రాష్ట్రంలో రైతాంగం సుభిక్షంగా ఉండాలని, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ సంకల్ప పూజలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవడానికి ఆ దేవదేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి దంపతులు ప్రార్థించారు.

"రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఏపీ అభివృద్ధిని కాంక్షిస్తూ పరమశివుని అనుగ్రహం కోసం ఈ పూజలు నిర్వహించాం. రాష్ట్ర ప్రజలపై ఆ భోళాశంకరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాం." ఈ భక్తిరస స్ఫురిత పూజా కార్యక్రమానికి సంబంధించిన విశేషాలను, ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా వేదికల ద్వారా అభిమానులు, ప్రజలతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నార్థకం చేస్తున్నారు. చంద్రబాబు నిర్లక్ష్య వైఖరి కారణంగా పక్కనే ఉన్న తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తూ, కృష్ణా నీటిని తరలించుకుపోతున్నారు.

గడిచిన రెండేళ్లుగా ప్రజలకు ఏది అవసరమో వాటిని పక్కన పెట్టి, తనకు ఏది లాభమో ఆ పనులు మాత్రమే చేస్తూ చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడు. మాయమాటలతో చంద్రబాబు గ్రేటర్ రాయలసీమ ప్రజలను వంచనకు గురి చేస్తున్నాడు. ఎగువ రాష్ట్రాల్లో కృష్ణా నదిపై అక్రమ ప్రాజెక్టుల వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని గగ్గోలు పెడుతున్నా చంద్రబాబు పట్టించుకోవడం లేదు. తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల ద్వారా రోజూ 7 టీఎంసీల నీటిని తరలిస్తున్నారు. కర్నాటకలో అప్పర్ భద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులు పూర్తయితే కనీసం 130 టీఎంసీల నీరు ఆగిపోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాయలసీమ నీటి ఇబ్బందులకు పరిష్కారం చూపినట్టవుతుందని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది.

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.1000 కోట్లతో 90 శాతం పనులు పూర్తయ్యాయని, కాబట్టి మిగిలిన పనులు పూర్తి చేయాలని గ్రేటర్ రాయలసీమ పరిధిలోని ఆరు జిల్లాల్లో మీటింగ్ పెట్టి ప్రభుత్వానికి వివరించడం జరిగింది. కానీ, జగన్ గారికి మంచి పేరొస్తుందనే కుట్రతో రెండేళ్లు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పక్కన పెట్టేశాడు. 90 శాతం పనులు పూర్తి చేసుకుని మరో వెయ్యి కోట్లు ఖర్చు చేస్తే అందుబాటులోకి వచ్చే రాయలసీమ ఎత్తిపోతల గురించి ఆలోచన చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు పేరుతో గాల్లో లెక్కలు చెప్పి కాలయాపన చేస్తూనే ఉన్నాడు. ఉద్దేశపూర్వకంగానే రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై చంద్రబాబు చిన్నచూపు చూపిస్తున్నాడు.

రెండేళ్ల పాలనంతా ఎల్లో మీడియా ప్రకటనల్లో తప్ప పనితనం కనిపించలేదు. కనీసం ఒక్క కొత్త పింఛన్ ఇచ్చిన పాపాన పోలేదు. ఓటేసిన ప్రజల నమ్మకానికి చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ధ్వజమెత్తారు.

## హోంమంత్రి అనితపై వ్యాఖ్యలు దారుణం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని సూచించారు. ఇలా మానసిక క్షోభను గురి చేసే విమర్శలను చేయడం సరికాదని పేర్కొన్నారు. గుడివాడ అమర్నాథ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని.. భేషరతుగా అనితకు క్షమాపణ చెప్పాలని పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# వైద్య రంగంలో సరికొత్త విప్లవం

**ఒకే ఒక్క రక్త పరీక్షతో 50 రకాల క్యాన్సర్ల గుర్తింపు**

**- ప్రాథమిక దశలోనే మహమ్మారిని పసిగట్టే సరికొత్త సాంకేతికత**

**- లక్షణాలు బయటపడకముందే హెచ్చరించే 'ఎంసీఈడీ' పరీక్షలు**

**- క్యాన్సర్ రహిత సమాజం దిశగా వైద్య శాస్త్రం ముందడుగు**

(ప్రజా ప్రతిభ – ఆరోగ్య విభాగం):

మానవాళిని దశాబ్దాలుగా పీడిస్తున్న ప్రాణాంతక మహమ్మారి క్యాన్సర్‌పై పోరులో వైద్య శాస్త్రం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఎలాంటి శారీరక లక్షణాలు బయటపడక ముందే, కేవలం ఒకే ఒక రక్త పరీక్ష ద్వారా శరీరంలో దాగి ఉన్న దాదాపు 50 రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించే అద్భుత సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. వైద్య రంగంలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న ఈ పరిశోధన, భవిష్యత్తులో లక్షలాది మంది ప్రాణాలను కాపాడనుందని అంతర్జాతీయ వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.




### ముందే గుర్తిస్తే.. నయం సులువు!

సాధారణంగా క్యాన్సర్ వ్యాధి ముదిరిన తర్వాత (3వ లేదా 4వ దశలో) మాత్రమే శారీరక లక్షణాలు బయటపడతాయి. ఆ దశలో చికిత్స అందించడం వ్యయప్రయాసలతో కూడుకున్నదే కాకుండా, ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. అయితే, ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన 'మల్టీ-క్యాన్సర్ ఎర్లీ డిటెక్షన్' పరీక్షల ద్వారా వ్యాధిని మొదటి లేదా రెండో దశలోనే గుర్తించే అవకాశం లభిస్తుంది. దీనివల్ల రోగికి తక్కువ ఖర్చుతో, సులభంగా చికిత్స అందించి పూర్తిగా నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మేళవింపుతో..

ఈ సరికొత్త రక్త పరీక్ష పూర్తిగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తుంది.

డీఎన్ఏ విశ్లేషణ: మన రక్తంలో తిరిగే క్యాన్సర్ కణాల యొక్క డీఎన్ఏ లోని సూక్ష్మ మార్పులను ఈ పరీక్ష అత్యంత ఖచ్చితత్వంతో గుర్తిస్తుంది.

ఖచ్చితమైన అంచనా: అడ్వాన్స్‌డ్ ఏఐ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించి, శరీరంలో ఏ అవయవానికి (ఉదాహరణకు ప్యాంక్రియాస్, కాలేయం, ఊపిరితిత్తులు, గొంతు) క్యాన్సర్ సోకే అవకాశం ఉందో ఈ పరీక్ష ముందే అంచనా వేస్తుంది.

### మానవాళికి వరం..

సహజంగా స్క్రీనింగ్ పరీక్షలు లేని ప్యాంక్రియాటిక్, కిడ్నీ వంటి ప్రమాదకరమైన క్యాన్సర్లను కూడా ఈ పరీక్ష ద్వారా ప్రాథమిక దశలోనే పసిగట్టవచ్చు. ఈ సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాల రేటు గణనీయంగా తగ్గుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు సైతం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వైద్య రంగంలో సంభవిస్తున్న ఈ విప్లవాత్మక మార్పు, భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజ స్థాపనకు బలమైన పునాది కాబోతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇచ్చిన ఏపీ ఆదివాసీ జేఏసీ బృందం





రంపచోడవరం జూన్ 15(ప్రజాప్రతిభ న్యూస్ )

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ హాల్ నందు ఈరోజు పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ కి ఏపీ ఆదివాసీ బృందం వినతి పత్రాలు అందజేస్తామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ పోలవరం జిల్లా దేవీపట్నం మండల పరిధిలోని పాతది చిన్న రమణయ్య పేట గ్రామపంచాయతీ కొత్తది దేవారం గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామస్తులైన (1) దండంగి (2) గంగంపాలెం (3) మూలపాడు (4( తోయ్యేరు గ్రామాలలో సుమారు 993 కుటుంబాల ప్రజలకు త్రాగడానికి మంచినీళ్లు లేక సుమారు ఇదే సంవత్సరం మార్చి చివరివారం నుండి జూన్ మూడో వారం వరకు సుమారు మూడు నెలల నుండి మంచి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు మంచినీళ్లు తెచ్చుకునేందుకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇందుకూరుపేట గ్రామం వెళ్లి తెచ్చుకుంటున్నారు బాలింతలు వృద్ధులు,వికలాంగులు మంచినీళ్లు తెచ్చుకోవటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.నాలుగు గ్రామాలకు కలిపి ఒకటే చేతి పంపు పని చేయడంతో గృహ అవసరాలకు వాడుకునే నీళ్లకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆదివాసీ ప్రజలు జీవించే హక్కును కాపాడాలని కోరుతూ పోలవరం జిల్లా మెజిస్ట్రేట్ మరియు జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ కి తక్షణమే మంచినీటి సమస్య పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మరియు ఇటీవల విడుదలైన పెద్ది సినిమా హీరో మరియు దర్శకుని పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి పత్రాలు అందజేశామన్నారు అలాగే ఇటీవల విడుదలైన పెద్ది సినిమాలో ఆదివాసీ సమాజాన్ని అవమానపరిచి వారి మనోభావాలను కించపరిచేలా ఉన్న భాష మరియు వివాదస్పద డైలాగులను తక్షణమే తొలగించి పెద్ది సినిమా హీరో దర్శకుని పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన తీసుకోవాలని భారత రాజ్యాంగంలో ఆదివాసులకు ప్రత్యేక చట్టాలు హక్కులు సమాన అవకాశాలు కల్పిస్తే నేటి తరంవారు వాటిని తుంగలో తొక్కుతుంది కావున పెద్ద సినిమా డైరెక్టర్ బుచ్చిబాబు పై హీరో రామ్ చరణ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని తెల్లం శేఖర్ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో శరభ వరం దేవారం ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర మిర్తివాడ వీర రెడ్డి కొమరం కృష్ణ దొర చవలం విద్యాసాగర్ భారత్ ఆదివాసీ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ ప్రచార కార్యదర్శి కోసు సోమన్న దొర ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తుర్రం చంద్రరావు దొర మొదలైన వారు పాల్గొన్నారు

# అచ్యుతాపురం సెజ్‌లో యోగా దినోత్సవ వేడుకలు

**యోగా ఆరోగ్యకర జీవితానికి మార్గం**

**యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**





అనకాపల్లి జిల్లా బ్యూరో(అచ్యుతాపురం) ప్రజా ప్రతిభ జూన్ 15:

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అచ్యుతాపురం సెజ్‌లోని వన్ స్టాప్ సెంటర్‌లో సోమవారం పారిశ్రామిక కార్మికులతో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మహిళలు, యువత కలిసి యోగా ఆసనాలు నిర్వహించి యోగా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకున్నారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, సెజ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# 17న జరిగే యోగాంధ్ర

# సుపరపాలను పై రెండేళ్లు కార్యక్రమాలను విజయవంతం చేయండి

## టిడిపి శ్రేణులకు ప్రగడ పిలుపు

అనకాపల్లి జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ నాగేశ్వర రావు) జూన్ 15:

అనకాపల్లి జిల్లాలోని బుధవారం జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఎలమంచిలి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో ఉదయం ఆరు గంటల నుండి యోగాంధ్ర కార్యక్రమం 10 గంటల నుండి అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్లో కూటమి సుపరిపాలన పై రెండేళ్లు కార్యక్రమం జరుగుతుందని




తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో ఉన్న రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జులు కూటమి అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సంపాదకీయం

## మారుతున్న కాలం.. మారని బాధ్యత!




రెండు దశాబ్దాల క్రితం 'భవిష్యత్తు' అని మనం దేనినైతే ఊహించామో, సరిగ్గా ఆ కాలంలోనే మనం ఇప్పుడు జీవిస్తున్నాం. 2026 జూన్ మాసం సగభాగంలోకి అడుగుపెట్టాం. ఎండలు మండిపోతున్నా, అక్కడక్కడా వర్షపు జల్లులు పలకరిస్తూ ప్రకృతి తన సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. కానీ, మానవ సమాజం తన సమతుల్యతను కాపాడుకుంటోందా? అనేదే ప్రస్తుత ప్రశ్న.

### సాంకేతికత – సామాజిక దూరం

ఈరోజు ప్రతి ఒక్కరి చేతిలో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గ్యాడ్జెట్లు ఉన్నాయి. ప్రపంచం మన వేలికొనలపై ఆడుతోంది. కానీ, పక్కనే ఉన్న మనిషి మనసును చదవడం మాత్రం మనం మర్చిపోతున్నాం. సాంకేతికత పెరిగేకొద్దీ మనుషుల మధ్య "డిజిటల్ కనెక్టివిటీ" పెరుగుతోంది కానీ, "ఎమోషనల్ కనెక్టివిటీ" తగ్గుతోంది.

కొత్త ఆకర్షణ: సమాచార విస్ఫోటనం – అంతర్గత ప్రశాంతత నేడు మనల్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య సమాచార అతివృష్టి. నిమిషానికి వేల నోటిఫికేషన్లు, క్షణక్షణానికి మారే ట్రెండ్లు మనిషిని నిరంతరం పరుగులెత్తిస్తున్నాయి. ఫలితంగా, శారీరక శ్రమ తగ్గి మానసిక అలసట పెరుగుతోంది. కృత్రిమ మేధ (ఏఐ) మన పనులను సులువు చేస్తోందే కానీ, మన మనసుకు ప్రశాంతతను ఇవ్వలేదు.

సాంకేతికత ఎంత పెరిగినా 'ఆనందం' అనేది బయట దొరికే వస్తువు కాదు, అది అంతర్గతంగా అలవరుచుకోవాల్సిన కళ అని గుర్తించాలి. రోజులో కనీసం గంట సమయమైనా గ్యాడ్జెట్లకు దూరంగా, డిజిటల్ డిటాక్స్ అవుతూ ప్రశాంతంగా గడపడం నేటి తరం తక్షణ అవసరం.

### పర్యావరణ హెచ్చరికలు

ఋతుపవనాలు ఆలస్యం కావడం, ప్రకృతి వైపరీత్యాలు పెరగడం వంటివి ఈ మధ్యకాలంలో సర్వసాధారణమైపోయాయి. ఇది ప్రకృతి మనకు ఇస్తున్న ముందస్తు హెచ్చరిక. అభివృద్ధి పేరుతో మనం చేస్తున్న పర్యావరణ విధ్వంసానికి మూల్యం చెల్లించే రోజులు దగ్గరపడ్డాయి. ఇప్పటికైనా పచ్చదనాన్ని కాపాడుకోవడం, వనరులను పొదుపుగా వాడుకోవడం మన తక్షణ కర్తవ్యం.

### యువతపై గురుతర బాధ్యత

నేటి యువతరం ఎంతో తెలివైంది, చురుకైనది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను వారు నిశితంగా గమనిస్తున్నారు. అయితే, కేవలం సోషల్ మీడియా వేదికల మీద స్పందించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో మార్పు కోసం వారు నడుం బిగించాల్సి ఉంది.

### ముగింపు

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. మార్పు సహజం. కానీ ఆ మార్పు సమాజ శ్రేయస్సుకు, మానవత్వపు మనుగడకు తోడ్పడేలా ఉండాలి. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, మానసిక ఆరోగ్యాన్ని, పాత విలువలను, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే మన ప్రగతికి ఒక అర్థం ఉంటుంది. ఈ రోజును కేవలం మరో క్యాలెండర్ పేజీగా మార్చకుండా, మన ఆలోచనల్లో ఒక మంచి మార్పునకు నాందిగా మలుచుకుందాం !!

**సంపాదకులు :**

**'ప్రజా ప్రతిభ' చీఫ్ ఎడిటర్ దానూరి శ్రీనివాసరావు**

# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 56 వినతులు

## ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి

## అధికారులకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్



**కుప్పం, జూన్ 15, (ప్రజా ప్రతిభ):**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు రాజు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమానికి వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. ఈ సందర్భంగా మొత్తం 56 వినతులు, ఫిర్యాదులు అందాయి. అందిన వినతుల్లో సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖకు 16, రెవెన్యూ శాఖకు 12, పెన్షన్లకు సంబంధించినవి 7, భూ సేకరణ శాఖకు 3, పోలీస్, ప్రజారోగ్య, హౌసింగ్, మున్సిపాలిటీ శాఖలకు చెరో 2, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖ, స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డు, గ్రామీణ నీటి సరఫరా, ఏపీ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఇరిగేషన్, సబ్ రిజిస్ట్రార్, ఆర్ అండ్ బీ, అటవీ శాఖ, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన వినతులు అందాయి. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని ప్రాధాన్యతగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలని పేర్కొన్నారు. అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## వెంకటగిరి నియోజకవర్గ

# రైతాంగ సంక్షేమమే నా మొదటి ప్రాధాన్యత

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ...

**వెంకటగిరి, జూన్ 15(ప్రజా ప్రతిభ ):**



వెంకటగిరి నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా, రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం వెంకటగిరి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్ని అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను ఎటువంటి కొరత లేకుండా ఎకరాకు మూడు బస్తాల చొప్పున సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో భూమికి సంబంధించిన వివాదాలు, గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న తప్పుడు డాక్యుమెంట్ల తయారీ వంటి సమస్యలను పూర్తిగా అరికడతామని, అర్హులైన రైతులకే పట్టాదారు పాసుపుస్తకాలు అందేలా పారదర్శకమైన వ్యవస్థను రూపొందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



ప్రతి శుక్రవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు నిరంతరం పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలనను ప్రజలకు చేరువ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రామకృష్ణ ఉద్ఘాటించారు.

## చిట్టమూరు గిరిజన కాలనీలో

# హోమియో మందులు పంపిణీ

## అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు చాపలు, విద్యా సామాగ్రి పంపిణీ.





**చిట్టమూరు జూన్ 15. ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండల కేంద్రమైన చిట్టమూరు గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రం వద్ద సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు కాల్ మీ వాసులకు హోమియో మందులు పంపిణీ చేశారు అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అవసరమైన విద్యాసామాగ్రి చాపలను సూపర్వైజర్ కవిత చేతుల మీదగా ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. చిరంజీవి ముప్పవరపు అవినాష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అవినాష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీజనల్ వ్యాధులైన చికెన్ ఫాక్స్ అమ్మవారు వేసవి వడగాల్పులు తట్టుకునేందుకు ముందస్తు జాగ్రత్త చర్యగా వాడుకునే హోమియో మందులను చిన్నారులకు గ్రామస్తులకు పంపిణీ చేశారు. గిరిజనుల సంక్షేమమే తమ ఫౌండేషన్ లక్ష్యమని ఆ దిశలో పయనిస్తున్న లీలామోహన్ కృష్ణకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం. వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడి టీచర్ రత్నమ్మ గిరిజన కాలనీవాసులు, అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

# పాతపేటలో ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి: రాజ్‌కుమార్

**కుప్పం, జూన్ 15 (ప్రజా ప్రతిభ):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సోమవారం కుప్పం పట్టణంలోని పాతపేట ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఎస్. రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఇప్పటికే ఉన్న ఓటర్లు తమ వివరాలను సరిచూసుకొని అవసరమైతే సవరణలు చేయించుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేని యువత, ఇటీవల 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు తప్పనిసరిగా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే చిరునామా మార్పు, పేరు సవరణ, ఇతర వివరాల్లో మార్పులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించి తమ వివరాలను నవీకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించి ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, అందుకే ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావాలని నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జీలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం




విజయవంతంగా సాగిందని పట్టణ టీడీపీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ తెలిపారు.

## కోగులేరు గ్రామంలో

### శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.



**పెద్దపంజాణి జూన్ 15(ప్రజాప్రతిభ).**

పెద్దపంజాణి మండలం కోగులేరు గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో గ్రామసేవ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి భజన మండలి, చౌడేపల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేద మరియు అవసరమైన పిల్లలకు 25 మందికి చాక్లెట్లు, 25 మందికి పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా 10 మంది పిల్లలకు వస్త్రాలు అందజేశారు. అలాగే 10 నిరుపేద కుటుంబాలకు అరడజను చొప్పున అరటిపండ్లు పంపిణీ చేశారు. స్వామివారి పాకెట్ ఫోటోలు, విభూది ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ సేవా కార్యక్రమంలో జిల్లా జాయింట్ యూత్ సమన్వయకర్త నరేష్, బాలవికాస్ గురువు హేమలత, సేవాదళ్ సభ్యులు మహేష్ పాల్గొని సేవలు అందించారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి భజన మండలి, చౌడేపల్లి కన్వీనర్ శ్రీమతి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

## దలవాయి కొత్తపల్లిలో ఎస్ఐఆర్ జోరు

### అర్హులంతా ఓటరుగా

### నమోదు కావాలని టీడీపీ నేతల పిలుపు



**కుప్పం, జూన్ 15 (ప్రజా ప్రతిభ):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా కుప్పం పట్టణంలోని దలవాయి కొత్తపల్లి ప్రాంతంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనిట్ ఇన్‌చార్జి సుబ్రమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు ఇర్ఫాన్, కౌన్సిలర్ అభ్యర్థి రవి, స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఓటర్ల జాబితాను పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయిన వారు, వివరాల్లో మార్పులు ఉన్న వారు సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హ పౌరుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అక్రమణకు గురైన చెరువు

### భూమిని రక్షించాలని గ్రామస్తుల వినతి





**వెంకటగిరి, జూన్ 15(ప్రజా ప్రతిభ ):**

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం జంగాలపల్లి గ్రామ చెరువు ఆక్రమణకు గురైందని గ్రామస్తులు గతంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణకి విన్నవించుకోవడం జరిగింది. ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులనుకూ ఆదేశాలు ఇవ్వడంతో మండల సర్వేయర్ చెరువు ను పరిశీలించి ఆక్రమణకు గురి అయిందని గ్రామస్తులకు నమునాతో తెలిపారని, ఆక్రమణ తొలగించమని శాసనసభ్యులు ఆదేశాల జారీచేసినా, సంబంధిత ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని జంగాలపల్లి గ్రామస్తులు పలువురు తెలిపారు. ఈ విషయంపై సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో పి.జి.ఆర్. ఎస్ లొ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా జంగాలపల్లి గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని చెరువు విస్తీర్ణం 48,15 సెంట్లు ఉందని ఈ చెరువు కింద దాదాపుగా 80 ఎకరాలు మగాణి భూమి సాగులో ఉండగా ఈ చెరువు నుండి పంట పొలానికి నీరు సరిపోక గ్రామ రైతులు ఇబ్బంది పడుతుంటే వెంకటగిరి మున్సిపాలిటీ బొప్పపురం గ్రామస్తులు కొందరు చెరువులలో 15 ఎకరముల భూమిని ఆక్రమించి తప్పుడు పత్రాలతో సంబంధిత ఇరిగేషన్, ఎలక్ట్రికల్ అధికారుల వద్ద పరిమిషన్ తీసుకుని చెరువులో ట్రాన్స్ఫార్మ్ లు ఏర్పాటు చేసే సాగు చేస్తున్నారని వారు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తమ గ్రామ చెరువులో ఆక్రమణకు గురైన ఆక్రమణ భూమిని తొలగించి, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## సెంట్ మేరీస్ జూనియర్ కాలేజ్

# అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం

**గూడూరు; జూన్ 15 ప్రజా ప్రతిభ**






నెల్లూరు జిల్లా గూడూరు సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న కోటి ప్రహ్లాద్ కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో డాక్టరేట్ తో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో చాన్సలర్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకున్నారు. అర్థశాస్త్రంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండ్ అండ్ ఫుడ్ సెక్యూరిటీ ఏ కేస్ స్టడీ ఇన్ నెల్లూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో గైడ్ ప్రొఫెసర్ కే రాధిక ఆధ్వర్యంలో పరిశోధనా పత్రం అందించినందుకు గాను డాక్టరేట్ తో గోల్డ్ మెడల్ కూడా అందుకున్నారు. గూడూరు పట్టణంలోని పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఎంతో అనుభవం ఉన్న అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఇప్పటికే ఆయన తెలుగు యూనివర్సిటీ నుండి ఎం ఏ ఆస్ట్రాలజీ, ఎంఏ ఎకనామిక్స్ లో విద్యను అభ్యసించారు. గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా జ్యోతిష్కుడుగా మంచి పేరు పొందిన వ్యక్తిగా గుర్తించబడ్డారు. ఈయనకు డాక్టరేట్, గోల్డ్ మెడల్ సాధించడంతో సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు శాలువాలతో సత్కరించి అభినందించారు.. అంతేకాకుండాఆయన అభిమానులు కూడా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సిసిలియా మాట్లాడుతూ అర్థశాస్త్రంలో పి పి హెచ్.డితో పాటు గోల్డ్ మెడల్ సాధించడం మా కళాశాలకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

## కూటమి ప్రభుత్వం

# రెండేళ్ల పాలనలో నియోజకవర్గం వెనుకబాటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ.

**విజయనగరం జిల్లా బ్యూరో రమణ.జూన్ 15 (ప్రజాప్రతిభ)**




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న ఎన్నికల ముందు ఎస్. కోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండ మహానాడులు నిర్వహించి అభివృద్ధి చేశామంటూ ఊకదంపుడు ప్రసంగాలు చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆరోపించారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అప్పటి నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి నియోజకవర్గంలో భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆక్రమణ భూములలో పెద్ద పెద్ద ప్యాలస్ లు నిర్మించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే చర్యలు తీసుకుంటామని రెండేళ్లు కావస్తున్న ఆ ప్రస్తావనే లేదని ఇవన్నీ ఎన్నికల స్టంట్ లో భాగమేనని అన్నారు. నియోజకవర్గంలో కూటమి నాయకుల ప్రాధ్బలంతో ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని వేల ఎకరాల జామి అగ్రహారం భూములను అధికారంలోకి వచ్చిన వెంటనే సాగులో ఉన్న వారందరికీ ఆ భూములపై హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చిన కోళ్ల లలిత కుమారి నేడు మరిచారని అన్నారు. వేపాడ మండలంలోని మారిక గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని ఏళ్ల తరబడి పోరాటాలు సాగిస్తున్న నేటి వరకు ఆ ఉసే ఎత్తలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడగలగా స్థాయిని పెంచారు గాని అందులో ఎటువంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేక నేటికీ డోలి మోతలు తప్పడం లేదని గ్రామాల్లో కూడా రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని అన్నారు. మండలంలోని కొట్టం పీహెచ్సీ ఒక్కటే మండలానికి సరిపోవటం లేదని గిరిజన గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా బొడ్డవరలో మరో పిహెచ్సి ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఈ నియోజకవర్గంలో విద్యార్థులకు ఉచితంగా అందించాల్సిన విద్య ప్రమాదకరంగా మారిందని విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు ఏర్పడుతున్నాయని అవి విద్య హక్కు చట్టాలను అమలు చేయకపోయినా నిబంధనలో ప్రకారం పాఠశాలలు నిర్వర్తించకపోయినా అటువంటి విద్యాసంస్థలపై అధికారులు చర్యలు చేపట్టడం లేదని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న కంపెనీలు మూతపడుతున్నాయని కొత్తవలస జిందాల్ స్టీల్ మూతపడి రెండేళ్లయిన ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మన ఎమ్మెల్యే తెరిపించలేదని అదేవిధంగా ఎస్.కోటలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిందాల్ పేరిట భూములు తీసుకుని 20 ఏళ్లు కావస్తున్న ఇంకా ఎం ఎస్ ఎం ఇ ఆ కంపెనీ ఈ కంపెనీ పేరుతో భూములు వ్యాపారం చేస్తున్నారే యువతకు ఉపాధి కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు మరిచారని 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని నేటికి ఒకటి కూడా కొత్త పెన్షన్ మంజూరు చేయలేదని, ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి ఇలా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, యుద్ధం పేరుతో కృత్రిమ గ్యాస్ కొరత సృష్టించారని అదేవిధంగా ఇక్కడ ఒక గ్యాస్ ఏజెన్సీ చాలటం లేదని జనాభా ప్రాతిపదికన మరో గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, పెందుర్తి నుంచి బొడ్డవరం వరకు నిర్మించబోయే జాతీయ రహదారి 516 బి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు అదేవిధంగా డబల్ ఇంజిన్ సర్కార్ పాలనలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదని రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని దేశంలో యువత మోడీ నిర్ణయాలు పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని ఉన్నారని అందులో భాగంగానే కాక్రోచ్ జనతా పార్టీ పట్ల నిరుద్యోగులు యువత కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు యువత భవిష్యత్తుకు దెబ్బతీస్తుండడంతో కాక్రోస్ జనసేన పార్టీకి ఎక్కడ సభలు పెట్టిన తండోపతండాలుగా యువత హాజరవుతున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఈ విధానాలను మార్చుకోవాలని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ, నాయకులు శంకర్, ముత్యాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జామి మండలంలోని కొత్తూరు గ్రామాన్ని

# సందర్శించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మొన్నంగి నాగరాజు మాదిగ

**విజయనగరము జిల్లా బ్యూరో,రమణ.జూన్ 15( ప్రజా ప్రతిభ )**



శృంగవరపుకోట నియోజకవర్గం, జామి మండలంలోని కొత్తూరు గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ ఈ సమావేశంలో మాట్లాడడం జరిగిందని,దళిత (మాదిగ) సామాజికవర్గానికి చెందిన మారడబుడి కిషోర్ బాబు అనే యువకుడి ఇంటిపై అదే గ్రామానికి చెందిన కొప్పులవెలమ (బీసీ) సామాజికవర్గ పెద్దలు కుల అహంకారంతో దాడికి పాల్పడ్డారని, కిషోర్ తన సొంత స్థలంలో రక్షణ గోడ (ప్రాహరీ గోడ) నిర్మించుకోవడమే ఈ గొడవకు ప్రధాన కారణమని,ఈ గోడ కట్టకముందు, పక్కనే ఉండే వెలమ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి ఇంటి మురుగునీరంతా కిషోర్ స్థలం గుండానే వెళ్లేదని . ఇప్పుడు గోడ కట్టడంతో ఆ నీరు వెళ్లే దారి మూసుకుపోయిందనే నెపంతో వారు ఈ దాడికి దిగారని, కిషోర్ తండ్రిని గ్రామంలోని రామాలయం వద్దకు వచ్చి క్షమాపణ చెప్పాలని వెలమ సామాజికవర్గ పెద్దలు డిమాండ్ చేశారని . రాత్రి వేళ రాలేము, ఉదయాన్నే వచ్చి వివరణ ఇస్తాము" అని కిషోర్ తండ్రి చెప్పడంతో వారు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారని "ఇప్పుడే రాకపోతే ఇంటికొచ్చి కొడతామని " అని హెచ్చరించారని,పెద్దల మాటపై గౌరవంతో కిషోర్ తండ్రి పంచాయితీకి వెళ్లగా, అక్కడ ఆయనపై తీవ్ర దుర్భాషలాడారని . "నీ కొడుకుని ఎందుకు తీసుకురాలేదని,మీ ఇంటికొచ్చి నీ కొడుకు సంగతి తేలుస్తాం" అంటూ అక్కడే ఉన్న కొందరు కిషోర్ తండ్రిపై భౌతిక దాడికి దిగారని,అంతటితో ఆగక కిషోర్ ఇంటిపైకి గుంపుగా వెళ్లి, ఆడ, మగ అనే తేడా లేకుండా అందరినీ చితకబాదారు. ఈ దాడిలో మహిళలు కూడా పాల్గొనడం గమనార్హంమని,

తన కొడుకును కొడుతుంటే అడ్డువెళ్లిన కిషోర్ తల్లిని దారుణంగా హింసించి, చీర లాగి అవమానించారని,ఈ అనాగరిక దాడిలో యువకుడు కిషోర్ కాలు విరగగా, అతని తల్లి చెయ్యి తీవ్రంగా గాయపడిందని . గ్రామంలో సామాజిక బహిష్కరణ ఒ వ్యవస్థల వైఖరి ఈ గ్రామంలో అధికార, ప్రతిపక్ష నాయకులందరూ రాజకీయ భేదాలను పక్కనబెట్టి, మాదిగ సామాజికవర్గంపై దాడి చేయడంలో ఏకమవ్వడం ఇక్కడి విషాదకరమని,దాడి అనంతరం ఊరంతా ఏకమై ఆ దళిత కుటుంబానికి పనులు ఇవ్వకుండా, పాలు, తాగునీరు అందకుండా పూర్తి స్థాయిలో సామాజిక బహిష్కరణ చేశారని,బాధితులు తక్షణమే పోలీసులను ఆశ్రయించినప్పటికీ, పోలీసులు మరియు ప్రజాప్రతినిధులు నిందితులకు కొమ్ముకాస్తూ ఏకపక్షంగా వ్యవహరించారని,ఆర్థిక, సామాజిక బలంతో కొప్పులవెలమ సామాజికవర్గ పెద్దలు అధికార యంత్రాంగాన్ని, వ్యవస్థలను మేనేజ్ చేయడం వల్లే బాధితులమైన మాకు న్యాయం జరగలేదని మీడియా పరంగా తెలియజేశారు

## పాఠ్యపుస్తకాలే జ్ఞానానికి మూలాధారం

# ఎస్ ఎమ్ సి చైర్మన్ దిండి రాజు

**గోకవరం జూన్ 15( ప్రజా ప్రతిభ)**

పాఠ్యపుస్తకాలే జ్ఞానానికి మూలాధారమని వాటిని శ్రద్ధగా చదవాలని గోకవరం మండలం కొత్తపల్లి గ్రామం రాజు గారి తోట మోడల్ ఎంపీపీ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ దిండి చైర్మన్ రాజు విద్యార్థులకు సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన చైర్మన్ దిండి రాజు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.పాఠశాల విద్యార్థులు చదువు లలోను, ఆటల్లోను ప్రతిభ కనబరుస్తున్నారని కో ఆప్టెడ్ మెంబర్ ముని వెంకట్రావు అన్నారు.ఈ కార్యక్రమంలో గోకవరం మండలం రాజుగారి తోట మోడల్ ప్రాథమిక పాఠశాలలో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను ఎస్ ఎం సి చైర్మన్ దిండి రాజు విద్యార్థులకు అందించారు.ఈ పాఠశాలలో అందరి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ కూటమి ప్రభుత్వం సకాలంలో అందించిదన్నారు. పాఠ్యపుస్తకాలే జ్ఞానానికి మూలాధారమని వాటిని శ్రద్ధగా చదవాలని చైర్మన్ రాజు విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో అడబాల సింగరయ్య,మల్లపురెడ్డి ఈశ్వరరావు, పాఠశాల ఎస్ ఎమ్ సి వైస్ చైర్మన్,ఎస్ ఎమ్ సి సభ్యులు,తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## వెంకటగిరిలో అంగన్వాడీ పిలుస్తోంది




**వెంకటగిరి, జూన్ 15(ప్రజా ప్రతిభ ):**

ఐ. సి. డి. యస్ ప్రాజెక్టు వెంకటగిరి వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో జూన్ 2 నుండి 20వరకు జరుగుతుందని సి. డి. పి. వో శంషాద్ బేగం తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం వెంకటగిరిలోని రాణిపేట అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. డి. పి. వో శంషాద్ బేగం మాట్లాడుతూ 3సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు.ఏ. ఐ సాం కేతికత ద్వారా పిల్లల మానసిక స్థితి ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. 2సంవత్సరాల పిల్లల్లో 80శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.పిల్లలకి అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారం,న్యూట్రిషన్ తో కూడిన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు 5రకాల అభివృద్ధి జరుగుతుందని,శారీరక, మానసిక,గణిత, ఉద్వేగ, సామాజిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.అనంతరం 5మంది 3సంవత్సరాలు నిండిన పిల్లలను సి. డి. పి. వో ఆధ్వర్యంలో నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సునీత, తల్లులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం

## కాకపోవడానికి ప్రభుత్వ వైఫల్యాలే కారణం






**పలమనేరు జూన్ 15( ప్రజా ప్రతిభ)**

రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడానికి ప్రభుత్వ వైఫల్యాలే కారణమని హైకోర్టు న్యాయవాది, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి పేర్కొన్నారు. అందులో భాగంగా సోమవారం డి.వి. మునిరత్నం అధ్యక్షతన గంగవరం మండలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్లో ప్రజా సమస్యలు, న్యాయ సలహాలు, పరిష్కార మార్గాలు అనే నినాదంతో ప్రజలతో మేమేకమై గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీకోట, బైరెడ్డిపల్లి, పలమనేర్, గంగవరం, పెద్దపంజాణి మండలాల నుండి అనేకమంది హాజరై వారి వారి సమస్యలను లిఖితపూర్వకంగా పుణ్యమూర్తికి సమర్పించడం జరిగింది. పలు సమస్యలపై అక్కడికి హాజరైన లబ్ధిదారులకు వారి సమస్యలను బట్టి న్యాయ సలహాలు, వాటి పరిష్కార మార్గాలు సూచించడం జరిగింది. ఎక్కువ శాతం రెవిన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు రావడంతో వాటిపై మండల తహసిల్దారు రేఖను నేరుగా కలిసి ,చర్చించడం జరిగింది. అదేవిధంగా మండల స్థాయి లో ఉన్న అంబేద్కర్ భవన్ స్థలం శ్రీలంక శరణార్థులు ఆక్రమణ విషయంపై సర్వే చేసి హద్దులు చూపించాలని కోరారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు వరకు మండల స్థాయిలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు, ఎస్సీ ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జీవో ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహించాలని తాసిల్దారుకు సూచించారు. అనంతరం మండల విద్యుత్ శాఖ అధికారిని అంబేద్కర్ భవనానికి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని కోరారు. గ్రీవెన్స్ డే కి వచ్చిన లబ్ధిదారులు హైకోర్టు న్యాయవాది చిన్న సలహాలను గమనించి ఇప్పటివరకు న్యాయవాదులు ఎవరు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించలేదని, హైకోర్టు న్యాయవాది పుణ్యమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 5మండలాలకు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా

# సవరణలో అప్రమత్తంగా ఉండాలి

### నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి...



**వెంకటగిరి, జూన్ 15(ప్రజా ప్రతిభ ):**

ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.వెంకటగిరిలోని ఎన్.జే.ఆర్ భవన్ లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని సూచించారు.అలాగే బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ల జాబితాలో అనవసర తొలగింపులు, తప్పులు, అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించాలని కోరారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని, పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించేందుకు కృషి చేయాలని అన్నారు.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని, ప్రతి గ్రామం, వార్డులో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## విజయనగరం పోలీస్ పెరడ్ గ్రౌండ్ లో సిటిజెన్ ఔట్ రీచ్ ఒ గవర్నెన్స్ రివ్యూ ప్రోగ్రామ్






**విజయనగరం జిల్లా బ్యూరో,రమణ.జూన్ 15 (ప్రజా ప్రతిభ)**

కూటమి ప్రభుత్వం 2 సంవత్సరాల విజయవంతమైన పాలన మరియు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం 12 సంవత్సరాల ప్రగతి ప్రయాణాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న “సిటిజెన్ ఔట్ రీచ్ ఒ గవర్నెన్స్ రివ్యూ ప్రోగ్రామ్”లి కార్యక్రమం ఈరోజు విజయనగరంలో పోలీస్ పెరేడ్ గ్రౌండులో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నేను( శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి) , దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ పాల్గొన్నాం. జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు,వంగలపూడి అనిత , ఎంఎస్ ఎంఈ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ , విజయనగరం పార్లమెంట్ ఇంచార్జ్ కిమిడి నాగార్జున , జిల్లా ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు అనాధ ఆశ్రమంలో వృద్ధులకు భోజనం పొట్లాలు పంపిణీ



**ప్రత్తిపాడు/తుని, జూన్ 15 (ప్రజా ప్రతిభ) :**

ప్రత్తిపాడు పాదాలమ్మ గుడి వద్ద ఉన్న అనాధ శరణాలయంలో వృద్ధులకు వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో వక్కలంక రమాకాంత్ భార్య వక్కలంక సత్య జ్ఞాపకార్థంగా సుమారు 30 మందికి భోజనం పొట్లాలను ఆర్థిక సాయంతో సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఎవరైనా పెళ్లిరోజు,పుట్టినరోజు తదితర కార్యక్రమాలు ఏమైనా ఉంటే మా సంస్థ ద్వారా వృద్ధులకు,అనాధలకు దాతల ఆర్థిక సహకారంతో భోజనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు సారా శ్రీను,దాసరి కృష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల జీవితాల్లో వికాసం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు





**గోకవరం జూన్ 15 (ప్రజా ప్రతిభ)**

విద్యార్థులు భవిష్యత్తు బాగుండాలంటే విద్యే ప్రధానమని అప్పుడే పిల్లల జీవితాలు వికసిస్తాయని రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు అన్నారు. సోమవారం నాడు కృష్ణుని పాలెం ఎంపీపీయుపి స్కూల్ నందు విద్యార్థులకు కన్నబాబు చేతుల మీదుగా పుస్తకాలు,బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కూటమి మంత్రి నారా లోకేష్ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్కూల్ తెరిచిన మొదటి రోజునే పుస్తకాలు బట్టలు పంపిణీ చేయడం గొప్ప విషయమని కన్నబాబు అన్నారు. విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకోవాలని, చదువు మన దగ్గర ఉంటే విలువలతో పాటు సంపద చేకూరుతుందని విద్యార్థులకు కన్నబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిమ్మరాజు దొర, ప్రధానోపాధ్యాయులు అబ్బులు,ప్రేమ్ కుమార్, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అమర వెంకటరామయ్య దొర, వైస్ చైర్మన్ మిరప సీత , మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దిబ్బ శ్రీను, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడిరాజు, గ్రామ పార్టీ సెక్రెటరీ తలాటి శివ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇప్పించండి మహాప్రభువు

### సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులు సమ్మె...

### జీతాలు లేక ఆందోళన బాట పట్టిన కార్మికులు .








**గోకవరం జూన్ 15( ప్రజా ప్రతిభ)**

తూర్పుగోదావరి జిల్లాలో సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మిక సిబ్బంది సోమవారం నుండి సమ్మె ప్రారంభించారు గత ఏడు నెలలుగా జీతాలు పీఎఫ్, ఈఎస్ఐ వంటివి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత కాంట్రాక్టర్ బకాయి జీతాలు చెల్లించకుండా వెళ్లిపోయి, కొత్త కాంట్రాక్టర్ కూడా నిర్వహణ నిధులు విడుదల చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆరోపించారు. మెయింటెనెన్స్ పనులు నిలిచిపోవడంతో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై నిలిచిపోతుందని ఈ ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. వీరి నిర్లక్ష్యానికి సక్రమంగా తాగునీరు ప్రజలకు అందించలేకపోతున్నామని సిబ్బంది తెలిపారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని, అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని ఉద్యోగులు వాపోయారు. ప్రస్తుతం అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొనడంతో సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు.బకాయి జీతాలను వెంటనే చెల్లించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గోకవరంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందించడం జరిగిందని తెలియజేశారు. వెంటనే ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు మా సమస్యలను పరిష్కరించాలని మాకు జీతాలు ఇప్పించాలని వాటర్ సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మా సమస్యలు పరిశీలించకపోతే రానున్న రోజుల్లో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. జీతాలు లేక పస్తులు ఉంటున్న ఈ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , పంచాయతీ రాజు శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్పందించిక మా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు , ప్రతినెల సక్రమంగా జీతాలు ఇచ్చే విధంగా, మోటర్లు, పైప్ లైన్, మెయింటినెన్స్ సక్రమంగా జరిగి సత్యసాయి మంచినీరు సరఫరా ద్వారా త్రాగునీరు ప్రజలకు అందేలాగా చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ సమ్మె కారణంగా మూడు నియోజకవర్గాలలో ఐదు మండలాలలో 90 గ్రామాలకు సత్యసాయి తాగునీరు అంతరాయం ఏర్పడుతుందని సత్యసాయి కార్మికులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఏపీలో పేదవారికి శుభవార్త

### రూ.లక్ష నుంచి రూ.50వేల వరకు ఇస్తారు, ఉచితంగానే.. మంత్రి కీలక ప్రకటన

**విజయనగరం జిల్లా బ్యూరో, రమణ.జూన్ 15( ప్రజా ప్రతిభ )**



ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. 2029నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు నిర్మిస్తామన్నారు గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారథి.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత 5.50 ఇళ్లు పూర్తి చేశామన్నారు.. వీటిని అబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. మరో రెండు నెలల్లో (ఆగస్టు నాటికి) మరో 2.70 ఇళ్లు, సెప్టెంబర్ నాటికి 1.62 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పీఎంఏవై 2.0 కింద ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఏపీలో పీఎంఏవై 2.0 కింద ఇళ్ల కోసం 10.42 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్రంలో ఇంటి నిర్మాణాల కోసం పేదలు పడుతున్న ఇబ్బందుల్ని గమనించి ప్రభుత్వం వారికి సాయం చేస్తోందన్నారు గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారథి. అందుకే పీవీటీజీలకు రూ.లక్ష, ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ.50 వేలు, బీసీలకు రూ.50 వేలు, మైనార్టీలకు రూ.50వేల చొప్పున అదనంగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై రూ.3,219.75కోట్ల భారం పడింది. 2026-27కు సంబంధించి మొత్తం 4.54 లక్షల ఇళ్లు, 2027-28లో 3.90 లక్షల ఇళ్లు, 2028-29లో 2.68 లక్షల ఇళ్లను నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. ఈ ఇళ్ల నిర్మాణం కోసం మొత్తం రూ.14,300 కోట్లు ఖర్చు చేయబోతున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన ఇళ్ల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం మళ్లీ గాడిలో పెడుతుందని..పేదలకు నాణ్యతతో ఇళ్లు కట్టించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రధానమంత్రి ఆవాస యోజన(గ్రామీణ్ 1.0) పథకం ద్వారా రాష్ట్రంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టించిందన్నారు మంత్రి. 2025 నవంబర్ 12న ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల మంది పేదలకు సొంతిళ్లను అందించి వారి కళ్లల్లో ఆనందాన్ని నింపామన్నారు. రెండో విడతలో 2.50లక్షల ఇళ్లను పూర్తిచేసి, లబ్ధిదారులకు వాటిని ఉగాది సందర్భంగా ఈ ఏడాది మార్చి నెలలో అందించామన్నారు. వచ్చే నాలుగైదు నెలల్లో మరికొన్ని ఇళ్లను లబ్ధిదారులకు అందించి కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేరుస్తుందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదరపు ఆర్థికసాయం విధానాన్ని పునరుద్ధరించడంతో లక్షలాది పేదల ఇళ్లల్లో, కళ్లల్లో ఆనందంలో ఉన్నారన్నారు. చంద్రబాబునిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 5.98లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీల కల నెరవేరుతోందన్నారు మంత్రి పార్థసారథి. 2024-2029 మధ్య కూటమి ప్రభుత్వం పేదవారికోసం 16,63,155ఇళ్లను నిర్మిస్తుందన్నారు. 2029నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు కేటాయిస్తామన్నారు.

# లింగంపేటలో యువతకు క్రికెట్ కిట్ పంపిణీ

### క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెంపొందించాలి- మాజీ సర్పంచ్ సంతోష్ కుమార్

**గొలుగొండ, జూన్ 15 ప్రజా ప్రతిభ**



గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ సంతోష్ కుమార్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రావుల మణికంఠ ఆధ్వర్యంలో గ్రామ యువతకు క్రికెట్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ యువకులు క్రీడల్లో రాణిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ కిట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామంలో యువతకు అవసరమైన క్రీడా సదుపాయాలను కల్పించేందుకు ఎప్పుడూ సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం పట్ల యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంతోష్ కుమార్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రావుల మణికంఠ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మంగరాజు, గ్రామ పెద్దలు గొంతిన నాని, చేబ్రోలు మల్లేశ్వరరావు, గోల్కొండ రవిశంఖర్, బొడ్డు నాని, మారిసా శివ, యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ విజయక్రిష్ణన్

**అనకాపల్లి జిల్లా బ్యూరో(తిమ్మరాజుపేట)(జర్నలిస్ట్ నాగేశ్వరావు) ప్రజా ప్రతిభ జూన్ .15**






జిల్లా కలెక్టరు, జిల్లా జాయింట్ కలెక్టరు వ్యవసాయ అధికారి ఆశాదేవి తో కలసి అనకాపల్లి జిల్లాలోని అచ్చుతాపురం మండలం, తిమ్మరాజుపేట గ్రామాములో గల సురేష్ ఫెర్టిలైజర్స్ అను ఎరువుల దుకాణమును తనిఖీలో ప్రభుత్వము వారు నూతన పద్దతిలో ప్రవేశపెట్టిన ఎరువుల సరఫరా విధానమును జిల్లా కలెక్టరు మరియు జిల్లా జాయింట్ కలెక్టరు వారు పరిశీలించారు. ఈ విధానములో రైతుల యొక్క భూమిని ఎరువుల సరఫరాకు అనుసందానిస్తు ఎ.పి.ఎ.ఐ.ఎం.ఎస్. పోర్టల్ ద్వారా ప్రై వేటు డీలర్లు, మండలములొని సొసైటీలు,రైతు సేవా కేంద్రాలు ద్వారా ఎరువుల సరఫరా చేయడం జరుగుతుంది. కేవలము భూయజమానికే కాకుండా కౌలు చేస్తున్న ఏ రైతుకైన ఎరువుల సరఫరా చేయడం జరుగుతుంది. ఈ పద్దతి వలన వ్యవసాయము చేయని వారికి ఎరువుల సరఫరాను అడ్డుకట్ట వెయడం అవుతుంది. ఇ ద నే సందర్భములో సదరు ఎరువుల దుకాణములో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని జిల్లా కలెక్టకి రైతులు ఫిర్యాదు చెయడం జరిగింది. దీనిపై వెంటనే జిల్లా కలెక్టరు వారు స్పందిస్తు ఎరువుల దుకాణమునకు 21 దినములు వరకు ఎటువంటి ఎరువులు విక్రయము చేయరాదని (స్టప్ సేల్) అదేవిదంగా దుకాణములో ఉన్న 25.02 టన్నుల (556 బస్తాలు)యురియా ఎరువులను సీజ్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వారిని ఆదేశించడము జరిగినది. జిల్లాలోని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో సంబంధిత మండల టాస్కొర్స్ అధికారులుచే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకొనవలెనని జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశించడము జరిగినది.ఈ కార్యక్రమములో ఎం.ఆశాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి, మరియు బి.సంఖర్ గౌవింద్, మండల వ్యవసాయ అధికారి మరియు స్థానిక రైతులు పాల్గొనడం జరిగినది.

# కొత్తపేట సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాసరావు?

**జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో సత్తా చాటిన వైనం**

**క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ చొరవ..**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇటీవల భారీ స్థాయిలో జనసేన పార్టీలో చేరిక**

**ఓటరు నమోదు ప్రక్రియలో ప్రత్యేక దృష్టిసారిస్తున్న కూటమి నేతలు**





**అనకాపల్లి జిల్లా బ్యూరో/రాంబిల్లి ప్రజా ప్రతిభ జూన్ 15:**

రాంబిల్లి మండలంలోని కొత్తపేట పంచాయతీలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గ్రామంలోని యువత ప్రాధాన్యత పెరగడంతో జనసేన తన సత్తా చాటుతుంది. అంతేకాకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కూటమి తరుపున అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం తోపాటు గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి సిసి రోడ్లకు మంచినీటి సదుపాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో అభివృద్ధి దిశగా పంచాయతీలు ముందుకు సాగుతున్నాయి. అదే సమయంలో కూటమిలో భాగంగా స్థానికంగా బలంగా ఉన్న నేతల సైతం జనసేన బలోపేతానికి మరింత కృషి చేస్తున్నారు. ఇదే తరహాలో కొత్తపేట గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే విజయకుమార్ దృష్టికి తేవడంతో జనసేన పార్టీ నేత తేడ్లపు శ్రీనివాసరావు కృషి సమస్యల పరిష్కారానికి చేస్తున్నారు. ఇటీవల జరిగిన జనవాణి కార్యక్రమంలో గ్రామంలోని పలు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ దృష్టికి తీసుకురావడంతో పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని స్మశాన వాటిక నిత్యం నీటితో నిల్వ ఉండిపోవడంతో ఒక వర్గం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా మరోవైపు ఎన్ ఏ ఓ బి ప్రహరీ నిర్మాణంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందుకు ప్రత్యామ్నాయం చూపాలంటూ వినతిపత్రం ఇవ్వడంతో ఎమ్మెల్యే స్పందించారని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం జరగలేదని మంచినీటి సౌకర్యం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో యువత ప్రాధాన్యతను గుర్తించడంతోపాటు జనసేన పార్టీ తరపున కూటమి నేతలతో కలిసి సర్పంచ్ అభ్యర్థిగా గ్రామస్తుల అభ్యర్థన మేరకు పోటీ చేయబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ జనసేన పార్టీ బలోపేతానికి సహకారాన్ని అందించడంతోపాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు యువత తిరిగి జనసేన పార్టీని స్థానిక సంస్థల ఎన్నికలలోను బలోపేతం చేసేందుకు అవసరమైన కృషి చేస్తున్నారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటా బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కొత్తపేట గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని అంతేకాకుండా గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే విజయ్ కుమార్ హామీ ఇచ్చారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సమయత్వం కావడంతో పాటు గ్రామములోని సమస్యలను పరిష్కరించేందుకు సమిష్టిగా యువత పెద్దలు మహిళలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలోకి అత్యధిక సంఖ్యలో చేరారని గ్రామ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యేకి తెలపడంతో పాటు





అందుకు వీలుగా గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకత్వంలోనూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామములో ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకుంటామని శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజలందరు సహకారంతో రామాలయం నిర్మాణం చేపట్టామని అంతేకాకుండా కొత్తపేట గ్రామంలో అత్యాత్మక భావనతో కూడిన వాతావరణం ఉంటుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామంలోని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నేతృత్వంలో శ్రీకారం చుడతామని శ్రీనివాసరావు ప్రజా ప్రతిభ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ కి సంబంధించి ఎమ్మెల్యే విజయ్ కుమార్ నేతృతంలో అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడంతో పాటు యువతకు ఉపాధి ఉద్యోగ కల్పనతో పాటు స్థానిక పరిశ్రమలలో అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీలలో ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే విజయకుమార్ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల జనసేన పార్టీలో చేరిన వారిలో పలువురు ముఖ్యులు యువత మహిళలు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాడెం రాజబాబు ,తేలి వెంకటేశ్వరరావు ధర్మాల సత్యనారాయణ కడగల పైడిరాజు, ధర్మాల అప్పల రెడ్డి , యన్నంరెడ్డి అప్పల రెడ్డి తేలు నరసింహమూర్తి ,పప్పు సత్యనారాయణ ,పూడి బ్రహ్మాజీ బొడ్డు ప్రసాదు, బొట్టు సూరిబాబు పలువురు ప్రముఖులు ఉన్నారని తెలిపారు.

## న్యూఢిల్లీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..







**అనకాపల్లి జిల్లా బ్యూరో జర్నలిస్ట్ నాగేశ్వరావు ప్రజా ప్రతిభ జూన్ 15:**

ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్ న్యూఢిల్లీలో జరిగే "సేన ప్రస్థానం- దేశ సమగ్రత కోసం " కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ హాజరుకాగా దేశ ప్రయోజనాలు జాతీయ సమగ్రత ప్రజా సంక్షేమం దేశ అభివృద్ధి జాతీయ భద్రత ప్రజాస్వామ్య విలువలు పరికరక్షణలో జనసేన పాత్ర అంశాలపై ఏర్పాటు చేసిన చర్చలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు సన్యాసినాయుడికి సేవారత్న అవార్డు



**మాడుగుల,జూన్ 15 ప్రజా ప్రతిభ:**

మండలం సాగరం పంచాయతీ సాగరం కాలనీకి చెందిన ఆదర్శ రైతు కోట్ని సన్యాసి నాయుడుకు విశాఖకు చెందిన మదర్ థెరిస్సా సేవా సంస్థ సేవారత్న రాష్ట్ర స్థాయి అవార్డును అందజేసింది. ఆదివారం విశాఖలోని డాబాగార్డెన్స్లో ఉన్నవీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో బీజేపీ యువ మోర్చా విశాఖ జిల్లా అధ్యక్షుడు సతివాడ దుర్గాప్రసాద్చేతుల మీదుగా అవార్డును అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె. కృష్ణమూర్తి తెలిపారు. తక్కువ కాలంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించినందుకు సేవారత్న అవార్డు కింద సర్టిఫికేట్, గోల్డ్ మెడల్, మెమోంటో అందజేశామని పేర్కొన్నారు. అవార్డు గ్రహీత సన్యాసినాయుడు మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింతగా బాధ్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కె.సన్యాసమ్మ, శెట్టి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల సీనియర్ మెన్ హాకి ఛాంపియన్ షిప్ విజేత అనకాపల్లి

**అనకాపల్లి జిల్లా బ్యూరో/ఎలమంచిలి (జర్నలిస్ట్ నాగేశ్వరావు) ప్రజా ప్రతిభ జూన్ 15:**

సత్య సాయి జిల్లా అనంతపురంలో ఈనెల 12 నుండి 15 వరకు నిర్వహించిన అంతర్ జిల్లాల సీనియర్ మెన్ హాకీ ఛాంపియన్షిప్ లో అనకాపల్లి జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ పోటీలలో అనకాపల్లి జట్టు అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రదర్శనతో అగ్రస్థానాన్ని సాధించి ఛాంపియన్ గా నిలబడింది. విన్నర్స్ కప్పును రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా అనకాపల్లి జిల్లా జట్టు కెప్టెన్ సుంకర ఆనంద్ తో పాటు జట్టు సభ్యులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్లో జలమంచిలికి చెందిన ప్రతిభావంతుడు కొల్లి హర్ష అత్యుత్తమ ఆట తీరుతో " ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్" అవార్డును సొంతం చేసుకున్నాడు. జిల్లా చెట్టుకు మేనేజర్ గా నేవీ రాంబాబు పులివెందుల రాంబాబు సమర్థవంతంగా






సేవలందించారు జట్టు విజయానికి సహకరించిన క్రీడాకారులు కోచ్ లో నిర్వాహకులు అభినందించారు.

# ఆశ్రమ స్కూల్లో సీనియర్ సివిల్ జడ్జ్ ఆకస్మిక తనిఖీ.

## విద్యా బోధన, నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి.

**అనంతగిరి,న్యూస్ : అరకులోయ, జూన్ 15( ప్రజాప్రతిభ ):**

గిరిజన ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు నాణ్యమైన విద్య బోధన అందడంతో పాటు వారి కనీస ప్రాథమిక అవసరాలైన మౌలిక వసతుల కల్పనలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని జిల్లా సివిల్ సీనియర్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఆయన అనంతగిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల-2ను ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాల పరిసరాలను నిశితంగా పరిశీలించిన ఆయన, విద్యార్థినులు ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి కొరతపై ఆందోళన వ్యక్తపరిచారు.. నాణ్యమైన విద్యా బోధన అందాలి.

తనిఖీలో భాగంగా జడ్జ్ క్లాస్ రూమ్లకు వెళ్లి విద్యార్థినులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. ఉపాధ్యాయుల విద్యా బోధన తీరు, సిలబస్ పూర్తిపై అడిగి తెలుసుకున్నారు బాలికల క్రమశిక్షణ, వ్యాయామం, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు అనంతరం ఎంఈఓ-2 నాగేశ్వరరావు, హెచ్ఎం మంగమ్మలతో మాట్లాడుతూ, గిరిజన బాలికలకు మెరుగైన చదువును అందించాలని ఆదేశించారు.





కలెక్టర్, ఐటీడీఏ పీఓల దృష్టికి నీటి సమస్య.పాఠశాలలోని తాగునీటి ఎద్దడిని తీవ్రంగా పరిగణించిన జడ్జ్ సన్యాసినాయుడు కీలక హామీ ఇచ్చారు.ఈ సమస్యపై మంగళవారం తాను స్వయంగా అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, డీఈఓలతో అత్యవసరంగా చర్చిస్తానని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వసతులు కల్పించి, విద్యార్థినుల నీటి కష్టాలను శాశ్వతంగా తీరుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సీఆర్పీలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీలో వీనస్ విద్యార్థి పంచాడ దీక్షిత ఎంపిక

**మాడుగుల, జూన్ 15 ప్రజా ప్రతిభ:**



ఆరేళ్లుగా వరుసగా ఏటా వీనస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ నుంచి ట్రిపుల్ ఐటీకి విద్యార్థులు ఎంపిక అవుతున్నారు. అలాగే ఈ ఏడాది కూడా మాడుగుల వీనస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థిని పంచాడ దీక్షిత ఎంపికయ్యారని సంస్థ కరెస్పాండంట్ తాళ్ళపురెడ్డి నాగచంద్ర తెలిపారు. పంచాడ దీక్షిత మాడుగుల జెడ్పీహెచ్ స్కూల్లో చదువుకుంటూ వీనస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ లో తర్ఫీదు తీసుకుని పదో తరగతి ఫలితాలలో 579 మార్కులు సాధించిందన్నారు. తమ పాప ట్రిపుల్ ఐటీలో ఎంపిక అవ్వడానికి ఎంతో కృషి చేసిన తాళ్ళపురెడ్డి నాగచంద్రకు తండ్రి పంచాడ కేశవరావు తల్లి వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియచేశారు.

## గిరిజన సాగు చేసుకుంటున్నా భూములకి పట్టాలు ఇవ్వాలి సిపిఎం

**గొలుగొండ, జూన్ 15 ప్రజా ప్రతిభ**

అనకాపల్లి జిల్లాలో మైదాన ప్రాంత గిరిజనులు సాగు చేసుకుంటున్నా ఫారెస్ట్ భూములు కి పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి ఈరెల్లి చిరంజీవి సోమవారం గొలుగొండలో విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో రావికమతం రోలుగుంట నాతవరం గొలుగొండ మండలాల్లో 50 సంవత్సరాలు నుండి సాగు చేసుకుంటున్నా ఫారెస్ట్ భూములకి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మైదాన ప్రాంత గిరిజన గ్రామాలకి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు నాన్ షెడ్యూల్ ఏరియా ని ఐదో షెడ్యూల్లో చేర్చాలని ఏరియాకి ఐటిడి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్లేష్ భిన్న స్వామి ఈశ్వరరావు పాల్గొన్నారు



## విధులకు రాని సెక్రటరీ
# టీచర్‌పై చర్యలకు ఎమ్మెల్యే ఆదేశం

**అరకులోయ, జూన్ 15 (ప్రజాప్రతిభ ):**



అరకులోయ మండలం శిరగం సచివాలయం, మండల పరిషత్ పాఠశాలను ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వారం రోజులుగా విధులకు హాజరుకాని సచివాలయ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలకు గైర్హాజరైన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు. ప్రభుత్వ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కమ్మిడి అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పిఎం జన్మన్ గృహాల బిల్లులు విడుదల చేయాలి.



**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి చింతపల్లి జూలై 15 ప్రజా ప్రతిభ**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో జియో ట్యాకింగ్ చేసిన లబ్ధిదారులందరికీ గృహాలు నిర్మించుకోవటానికి నిధులు తక్షణమే విడుదల చేయాలని. పీఎం జన్మన్ గృహాల బిల్లులు వెంటనే చెల్లించాలని. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం చింతపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులతో వినతి పత్రం ఎంపీడివో కీ సమర్పించడం జరిగింది ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్. గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిరి చిరంజీవి మాట్లాడుతూ పీఎం జన్మన్ బకాయి బిల్లులతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో సర్వే చేసిన జనరల్ కేటగిరి లబ్ధిదారులైన ఆదివాసి గిరిజన జాతికి చెందిన. భగత. నూక దొర. వాల్మీకి. కోటియా కమ్మర తదితర కులాల వారికి బిల్లులు చెల్లించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణ పనులు వేగవంతమైన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీఎం జన్మన్ గృహాల పథకం. ప్రవేశపెట్టి రెండేళ్లు పూర్తయిన నేటికీ గిరిజన ప్రాంతంలో లబ్ధిదారులు ఖాతాలో బిల్లులో జమ కాకపోవడం లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు అని అన్నారు. గృహ నిర్మాణ సామగ్రి సిమెంటు. స్టీలు. ఇటుక. ఇసుక. ఇతర సామాగ్రి ధరలు రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒక్కొక్క గృహానికి అదనంగా బిల్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు కే వెంకటరావు. జి మహేష్.ఈ గణేష్ రావు. జి సుబ్బారావు. జి దావీద్. జి సుబ్బారావు. పి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా ప్రచార కార్యక్రమం
# 2026 పోస్టర్ల ఆవిష్కరణ




**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, జూన్ 15,(ప్రజా ప్రతిభ).**

వర్షాకాలంలో చిన్నారుల్లో విరేచనాల (డయేరియా) వ్యాధి ప్రబలే అవకాశాలు అధికంగా ఉండటంతో, 5 సంవత్సరాల లోపు పిల్లలను డయేరియా కారణంగా కలిగే అనారోగ్యం మరియు మరణాల నుండి రక్షించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "స్టాప్ డయేరియా ప్రచార కార్యక్రమం--2026" పోస్టర్లను జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, డయేరియా నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతంలోని 5 సంవత్సరాల లోపు పిల్లల కుటుంబాలకు ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానాన్ని ప్రదర్శించడంతో పాటు, విరేచనాల నివారణ, పరిశుభ్రత పాటించాల్సిన విధానాలు, చికిత్సకు సంబంధించిన సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల్లో విరేచనాల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. డయేరియా నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.

## యర్రగొండపాలెంలో ఘనంగా
# '2 సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవం
### ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పాలనకు ఇది గుర్తింపు : గూడూరి ఎరిక్షన్ బాబు.

**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, జూన్ 15,(ప్రజా ప్రతిభ).**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "2 సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవ" కార్యక్రమాల్లో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత హాజరై ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సాధికారత, మౌలిక వసతుల కల్పన వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు.సంక్షేమం ప్రజలకు భరోసా ఇస్తే, అభివృద్ధి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మిస్తుంది" అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు.ఇది కేవలం రెండేళ్ల విజయోత్సవం మాత్రమే కాదని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పాలనకు లభించిన గుర్తింపని ఆయన అభిప్రాయపడ్డారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని స్పష్టం చేశారు.చివరగా రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్య, యువత, ఉపాధి రంగాల్లో విశేష కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# తోటల పెంపకంతోనే గిరి రైతులకు శాశ్వత ఆదాయం
## కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు.

**అనంతగిరి, న్యూస్ : అరకులోయ, జూన్ 15:(ప్రజాప్రతిభ ):**



అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన ఏజెన్సీ పరిధిలో గల 11 మండలాల రైతుల ఆర్థికాభివృద్ధికి ఉద్యానవన పంటలు ఎంతో దోహదపడతాయని, వీటి పెంపకంపై ఉపాధి హామీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు స్పష్టం చేశారు. సోమవారం ఆయన అనంతగిరిలో విలేకరులతో మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అందజేసే ఉద్యానవన మొక్కల పంపిణీని అధికారులు కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు ఉద్యానవన పంటల ప్రయోజనాలపై శెట్టి రాజు ఉద్యానవన పంటల వల్ల గిరిజన రైతులకు చేకూరే ప్రయోజనాలను సుదీర్ఘంగా వివరించారు. అందులో భాగంగా శాశ్వత ఆదాయ వనరు,ఆర్థిక బలోపేతం,జీవన నైపుణ్యాల వృద్ధి మెరుగుపడతాయని ఆయన సూచించారు.అధికారులు అలసత్వం వీడి కచ్చితంగా అమలు చేయాలని ఉపాధి హామీ పథకం ద్వారా లభించే 10 రకాల ఉద్యానవన మొక్కలు ప్రతి గిరిజన రైతుకూ సకాలంలో అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయాలకే పరిమితం కాకుండా నేరుగా గ్రామాల్లో పర్యటించి అర్హులైన రైతులను గుర్తించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుకూలమైన ఈ తోటల పెంపక పథకాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వంద శాతం విజయవంతం చేసేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని శెట్టి రాజు కోరారు.


## బొడ్డ గుమ్మి చాప రాయి
# జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించాలి

### ఉపాధి లేక వలస కూలిపై ఆధారపడుతున్న నిరుద్యోగ యువత
### చాపరాయి అభివృద్ధికి
### పర్యాటక సంస్థ ఐ టి డి ఎ సంస్థ స్పందించాలిలి
### ట్రైబల్ ఎన్ జి ఓ నెట్వర్క్ ప్రతినిధి బి నరసింగరావు

**అనంతగిరి, న్యూస్ : అరకులోయ, జూన్ 15 (ప్రజాప్రతిభ ):**







అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో అభివృద్ధికి వెనకబడి ఉన్న వాలాసి పంచాయితీలో గల బొడ్డ గుమ్మి జలపాతాన్ని ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక సంస్థ పర్యాటక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి పరచాలని ట్రైబల్ ఎన్ జి ఓ నెట్వర్క్ ప్రతినిధి బి నర్సింగరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి అందాలకు నిలయమై ఉన్న కొండ కోనల్లో నుండి సహజ సిద్దంగా జాలువారే బొడ్డ గుమ్మి చాపరాయి జలపాతం ఎ పి పర్యాటక సంస్థ ఐ టి డి ఏ సంస్థ గుర్తించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచాలని ఆయన అభిప్రాయపడ్డారు ఈ ప్రాంతంలో చదువుకున్న ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి పనులు లేక ఆర్థికంగా వెనకబడి కుటుంబ జీవనం మనుగడను కొనసాగించడానికి భార్యా పిల్లలతో పొరుగు జిల్లాల్లో వలస కూలి బాట పడవలసిన దుస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో ఉన్న బొడ్డ గుమ్మి చాపరాయి జలపాతం బంధావలస జలపాతం నుక్కుడి గుమ్మి జలపాతం రోలు గుండం జలపాతలు ఒకే ప్రాంతంలో ఉండడం గొప్ప విశేసం ఒంపులు సొంపులు తిరుగుతూ ప్రవహించే జలపాతాలు సహజ సిద్ధమైన కొండా కొనాలు ఎత్తయిన పర్వత శిఖరాలు స్వచ్ఛమైన వాతావరణం వీటి మధ్యలో ఉన్న ఉన్న చిన్న చిన్న పల్లెలు ఇటువంటి ప్రాంతాన్ని పర్యాటక సంస్థ ఐటీడీఏ సంస్థ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనీ స్థానిక యువతులకు స్థానికంగా ఉపాది కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు అలాగే ఈ జలపాతానికి సందర్శించే పర్యాటకులు దమ్ముకునుండి వాలాసికి 16 కిలోమీటర్లు దూరం ప్రయాణిస్తే 30 నిమిషాల్లో ఎత్తైన పర్వతాలు లోయాలు ఎంతో ఆకర్షణీయంగా మైమరిపించి కనువిందు చేస్తాయని ఆయన పేర్కొన్నారు పర్యాటకులు ఆస్వాదించడానికి ఫాస్ట్ ఫుడ్ సౌకర్యం టెంట్స్ సౌకర్యం గిరిజన సాంప్రదాయ నృత్యం దింసా ఆట పాటలతో సందడి వాతావరణం లో సేద తీర్చే అవకాశం లభిస్తుందన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో ప్రభుత్వం
# ఆదివాసీల హక్కులను ధిక్కరించడం తగదు
### ఆదివాసీలను రెచ్చగొడితే తీవ్రమైన ప్రతిఘటన.

**పాడేరు, న్యూస్ : అరకులోయ, జూన్ 15(ప్రజాప్రతిభ ):**





హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతంలో ప్రభుత్వ చర్యలన్ని రాజ్యాంగ వ్యతిరేక చర్యగానే ఉన్నాయని, ఆదివాసి ప్రజలను రెచ్చగొడితే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనార్స ప్రభుత్వ హెచ్చరించారు. నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్టిసి మెయిన్ రోడ్డు మీదిగా జిల్లా కలెక్టరేట్ ఆదివాసి నిరసన ప్రదర్శన అనంతరం గాలి వాన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జిల్లా కలెక్టరేట్ ముందు తీవ్రమైన నిరసన ప్రదర్శన సాగింది ధర్మసాగింది అధికారుల హామీలను ఆదివాసి ప్రజలు స్వీకరించలేదు. జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా సాగింది. హైడ్రో పవర్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వం చేపట్టుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అన్యాయాలు, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను సమగ్ర సమాచారంతో ప్రజల ముందు బయటపెట్టింది. అనంతరం జరిగిన ధర్నాల)లో

**ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స మాట్లాడుతూ**

గ్రామ సభల ఆమోదం లేకుండా బలవంతపు సర్వేలు వల్ల ఆదివాసులను రెచ్చగొట్టడం సరి అయింది కాదని,పెసా చట్టం, పంచాయతీ రాజ్ చట్టం మరియు రాజ్యాంగ 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామసభ అనుమతి తప్పనిసరినీ అయినప్పటికీ, గ్రామసభలను పక్కన పెట్టి సర్వేలు, భూ అన్వేషణలు, డ్రిల్లింగ్ పనులు చేపట్టడం జరుగుతోంది. ఇది స్పష్టమైన రాజ్యాంగ వ్యతిరేక చర్యనీ స్పష్టం చేశారు. ఆదివాసీలను రెచ్చగొట్టే, భయపెట్టే చర్యలు ప్రభుత్వం మానుకోవాలాని,

**గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ**

ఆదివాసీలకు ప్రాజెక్టు ప్రాంతాల్లో ప్రజల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూఆదివాసీలకు బెదిరింపులు, ఒత్తిడి, తప్పుడు సమాచారం అందించడం జరుగుతోంది. వారి సాంప్రదాయిక భూములు, అడవులు, జీవన వనరులను కాపాడుకోవాలని ప్రయత్నించే వారిని లక్ష్యంగా చేసుకోవడం జరుగుతోందాని ఆరోపించారు.

జిల్లా కలెక్టర్ కార్పొరేట్ ఒకపక్ష ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.

**గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాల్ దేవ్ మాట్లాడుతూ**

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హైడ్రో పవర్ ప్రాజెక్టును ఒకపక్షంగా ప్రచారం చేయడం, ప్రజల అభ్యంతరాలను, పర్యావరణ నష్టాలను విస్మరించడం జరుగుతోంది. ఇది నిష్పక్షపాతిత్వానికి విరుద్ధం మరియు ప్రజా సేవకుడి బాధ్యతను ఉల్లంఘించడం.

**అనంతగిరి జెడ్పిటిసి డిసరి గంగరాజు మాట్లాడుతూ**

అధ్యయనాలు పర్యావరణ మరియు సామాజిక ప్రభావ దాచిపెట్టడం అన్యాయం అన్నారు. సమగ్ర ఈయా (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ ) మరియు సియా (సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ ) నివేదికలను ప్రజల ముందు ఉంచకుండా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**జిల్లా కలెక్టర్ జారీ చేసిన సర్కులర్ దగ్ధంలిజూన్ 16న**

హైడ్రోపార్ ప్రాజెక్టు ఒప్పందలు రద్దు చేయాలని కోరుతూ నేడు కలెక్టరేట్ కొచ్చిన ఆదివాసి పట్ల జిల్లా కలెక్టర్ వైఖరి గౌరవంగా లేదని పైగా ఆదివాసి గ్రామంలో హైడ్రోపార్ ప్రాజెక్టు సమస్య లేదని చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు మరియు జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన సర్కులర్లను జూన్ 16వ తేదీ 17న గ్రామాల్లో దగ్ధం చేయాలని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక సాధన కమిటీ పిలుపునిచ్చింది.

**హైడ్రో పవర్ ప్రాజెక్టు పవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ సమావేశం 25న.**

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పై ప్రభుత్వ కుట్రాలను తిప్పుకొట్టడానికి ఆదివాసి గ్రామ పెద్దలు ప్రజా సంఘాతో కలిపి అరకు వెళ్లి గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నాం ఈ సమావేశానికి హైడ్రో వ్యతిరేక కమిటీ సభ్యులందరూ హాజరు కావాలి. ఈ కార్యక్రమంలో హైడ్రోపార్ ప్రాజెక్ట్ వ్యతిరేక సాధన కమిటీ మజ్జి సురేష్,కృష్ణంరాజు బూర్జ ఎంపీటీసీ హరి,సర్పంచ్ వెంగడం మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు గిరిజన సంఘం నాయకులు రామారావు తాపుల కృష్ణారావు తదితర ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసుల ప్రత్యేక చొరవ

## మీకోసం కార్యక్రమంలో 39 ఫిర్యాదుల స్వీకరణ

## ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 15, (ప్రజా ప్రతిభ ):**



ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితులకు సత్వర న్యాయం అందించడం లక్ష్యంగా మార్కాపురం జిల్లా పోలీసు శాఖ నిర్వహించిన "మీకోసం" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 39 ఫిర్యాదులు నమోదు కావడం గమనార్హం. జిల్లా పోలీసు అధికారి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజు, ఇతర పోలీసు అధికారులు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యల స్వరూపాన్ని తెలుసుకున్నారు.



ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించి చట్టపరంగా పరిష్కరించే చర్యలు చేపడతామని బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఉద్యోగ మోసాలు, ఆర్థిక మోసాలు, మోసపూరిత లావాదేవీలు, చీటింగ్ కేసులు, వ్యక్తిగత వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు సమర్పించారు. కొందరు తమ సమస్యలు నెలల తరబడి పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు వాటికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేశారు. అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించి, కేసుల స్వభావాన్ని బట్టి వెంటనే విచారణ ప్రారంభించాలని ఆదేశించారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం పోలీసు శాఖ బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బాధితులు నేరుగా వచ్చి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పించడం ద్వారా పోలీసు-ప్రజా సంబంధాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, వేగం, న్యాయం అనే మూడు అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అధికారులు వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చిన్నవైనా, పెద్దవైనా వాటిని నిర్లక్ష్యం చేయకుండా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు అధిక సంఖ్యలో నమోదైనట్లు తెలుస్తోంది. ఈ తరహా సమస్యల పరిష్కారానికి చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం చూపే అవకాశాలను కూడా పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని అధికారులు సూచించారు. బాధితులకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యల్లో భాగంగా "మీకోసం" కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించనున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ప్రజలు అందిస్తున్న సమాచారం, ఫిర్యాదులు నేరాల నియంత్రణకు, వివాదాల పరిష్కారానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజుతో పాటు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, కనిగిరి సీఐ శ్రీనివాసరావు, కంభం సీఐ మల్లికార్జునరావు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

## అధికారుల తీరుపై కలెక్టర్ విజయ సునీత అసంతృప్తి..



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 15, (ప్రజా ప్రతిభ ) :**

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన వినతులను పరిశీలించిన సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను వినిపించేందుకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి మొత్తం 238 అర్జీలు అందగా, వాటిలో 159 రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా ఉండటం గమనార్హం. మిగిలిన 79 అర్జీలు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధిక సంఖ్యలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులే రావడం ఆందోళనకరమన్నారు. భూ వివాదాలు, పట్టాదారు సమస్యలు, సర్వే అంశాలు, వారసత్వ హక్కులు వంటి అంశాలపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడకూడదన్నారు. పరిష్కరించగలిగే సమస్యలను కూడా పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాలకు రప్పించడం సరైన పద్ధతి కాదని, ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, వాటికి నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపడమే అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై ప్రతి శాఖ తమ వద్దకు వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా సేవలు అందించాలని స్పష్టం చేశారు. అర్జీల స్వీకరణ అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల స్వభావం, పరిష్కారానికి అవసరమైన చర్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, కంభం ఎస్‌డీసీ సత్యనారాయణ, హౌసింగ్ పీడీ మోహన్‌రావు, జిల్లా మైనింగ్ అధికారి రవిప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ పద్మావతి, జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి బాలాజీ నాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జమ్మనపల్లి ఎస్సీ కాలనీ

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మార్కాపురం జిల్లా బ్యూరో, లుంజల శేఖర్ , జూన్ 15, ( ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం మండలం జమ్మనపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. జమ్మనపల్లి ఎస్సీ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ ఇటీవల డాక్టర్ మహబూబ్ వలిని ఆశ్రయించారు. దీంతో ఆయన స్వయంగా కాలనీని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన అనంతరం సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో వీధి దీపాల కొరత ప్రధాన సమస్యగా మారిందని ఆయన పేర్కొన్నారు. రాత్రి వేళల్లో వీధులు పూర్తిగా చీకటిమయం అవుతున్నాయని, దీంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాల్సి వచ్చినప్పుడు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు. వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి కాలనీవాసులకు భద్రత కల్పించాలని కోరారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం మరో ప్రధాన సమస్యగా ఉందని వివరించారు. కాలనీ ఏర్పడి దాదాపు మూడు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ మురుగునీటి కాలువల నిర్మాణం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు వీధుల్లోనే నిల్వ ఉండడంతో దుర్వాసన వ్యాపిస్తోందని, దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. గతంలో కాలనీవాసులు మలేరియా, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల బారిన పడిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను అత్యవసరంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో కూడా కాలనీవాసులు వివక్షకు గురవుతున్నారని ఆరోపించారు. గ్రామంలో జరుగుతున్న పనుల్లో ఎస్సీ కాలనీ ప్రజలకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని, ఇతర ప్రాంతాల వారికి ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నారని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకం లక్ష్యం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ కాలనీ వాసులకు కూడా ఉపాధి హామీ పనుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీలో మౌలిక



సదుపాయాల కొరత కారణంగా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సమస్యల పరిష్కారానికి చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. కాలనీవాసుల ఆరోగ్యం, భద్రత, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా జిల్లా యంత్రాంగం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణం, ఉపాధి హామీ పనుల్లో సమాన అవకాశాల కల్పన వంటి అంశాలను అత్యవసరంగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకుడు షేక్ మహబూబ్ సుభాని, కాలనీవాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో అంగన్వాడీ పిలుస్తోంది




**వెంకటగిరి, జూన్ 15(ప్రజా ప్రతిభ ):**


ఐ. సి. డి. యస్ ప్రాజెక్ట్ వెంకటగిరి వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో జూన్ 2 నుండి 20వరకు జరుగుతుందని సి. డి. పి. వో శంషాద్ బేగం తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం వెంకటగిరిలోని రాణిపేట అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. డి. పి. వో శంషాద్ బేగం మాట్లాడుతూ 3సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. ఏ. ఐ సాం కేతికత ద్వారా పిల్లల మానసిక స్థితి ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. 2సంవత్సరాల పిల్లల్లో 80శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. పిల్లలకి అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారం,న్యూట్రిషన్ తో కూడిన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు 5రకాల అభివృద్ధి జరుగుతుందని,శారీరక, మానసిక,గణిత, ఉద్వేగ, సామాజిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనంతరం 5మంది 3సంవత్సరాలు నిండిన పిల్లలను సి. డి. పి. వో ఆధ్వర్యంలో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సునీత, తల్లులు పాల్గొన్నారు.

## సచివాలయాలపై ఆకస్మిక తనిఖీలు

# అలసత్వంపై కఠిన చర్యలు

**మార్కాపురం జిల్లా బ్యూరో, లుంజల శేఖర్ , జూన్ 15, ( ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం జిల్లా, పొదిలి పట్టణంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ఆంజనేయులు పరిపాలనలో వేగం పెంచారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే క్షేత్రస్థాయిలో పర్యటనలు ప్రారంభించి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, సచివాలయాల పనితీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. ఉదయం నుంచే పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మురుగునీటి కాలువలు, తాగునీటి సరఫరా పరిస్థితి, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారుల స్థితిగతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు నేరుగా ప్రజలతో మాట్లాడారు. డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రహదారుల మరమ్మతులు, వీధి పారిశుద్ధ్యంపై స్థానికులు చేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యమని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. పర్యటన అనంతరం పట్టణంలోని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరవ సచివాలయంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు ఉద్యోగులను గుర్తించారు. విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన ఆ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. ప్రజలకు సేవలు అందించాల్సిన ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవల విషయంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. సచివాలయ వ్యవస్థ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సచివాలయాలను ఆశ్రయిస్తున్నందున ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని కమిషనర్ పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సేవలు ప్రజలకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కూడా కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా విస్తరణ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను ప్రాధాన్య క్రమంలో చేపడతామని తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.



మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెంపుపై కూడా దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఆదాయం పెరిగితేనే అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయగలమని అభిప్రాయపడ్డారు. అందుకోసం ఆదాయ మార్గాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొంటూ పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీ కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలన, సచివాలయాల పనితీరు మెరుగుదల, పట్టణ అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మరిన్ని తనిఖీలు, సమీక్షలు నిర్వహించనున్నట్లు కమిషనర్ స్పష్టం చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూనే, సమర్థవంతంగా పనిచేసే ఉద్యోగులను ప్రోత్సహిస్తామని తెలిపారు.

# సమగ్ర రక్షిత మంచినీటి పథకము

## ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు సురక్షితమేనా?




**వాకాడు జూన్ 15 ప్రజా ప్రతిభ**

. తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు సురక్షిత త్రాగునీరు సరఫరాచేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ పథకం ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ పర్యవేక్షకుల నిర్లక్ష్య వైఖరి వలన ఆ పథకం లక్ష్యం నీరు గారుతున్నది. ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆర్డబ్ల్యూఎస్ విభాగపు మండల స్థాయి పర్యవేక్షకులు తమ విధులు పట్ల నిర్లక్ష్య వైఖరి, స్థానిక ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో లేకపోవడం విచారకరం. ఏళ్ల తరబడి ఆ పథకం ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు పరీక్షలు జరిపిన దాఖలాలు లేవు, వాటర్ ట్యాంకులు శు భ్రం చేస్తున్న పరిస్థితి లేదు. పేరుకు మాత్రం సురక్షిత రక్షిత నీరు కానీ కలుషితము అవుతున్నట్లు తెలుస్తుంది. మండలంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ పర్యవేక్షకుల నిర్లక్ష్యం వలన ప్రజారోగ్యం దెబ్బతింటున్నది .ఆ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. త్రాగునీరు కలుషితం పలు వ్యాధులకు ఆ నీరు తగిన వారు గురి అవుతున్నారు. ఈ శాఖను పర్యవేక్షిస్తున్న అధికార సిబ్బందికి అవగాహన లోపం ,ఉద్యోగ నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి, విధులకు కేవలం కొన్ని గంటల మాత్రమే సోమవారం మాత్రమే హాజరు కావడం, మిగిలిన పని దినాల్లో మండలానికి రాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నట్టు ప్రజా ప్రతినిధులు, ప్రజలు చెబుతున్నారు. వాకాడు మండలములో ఆర్డబ్ల్యూఎస్ శాఖ నిర్లక్ష్యం వలన మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులు గూర్చి సమగ్ర కథనం నిజం అందిస్తుంది. ఆ శాఖ ఉన్నత అధికారులు స్పందించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి అదే లక్ష్యం.

# జర్నలిస్ట్ మోహన్ ను పరామర్శించిన నేదురుమల్లి

**వెంకటగిరి, జూన్ 15(ప్రజా ప్రతిభ ):**

ఇటీవల అనారోగ్యంతో సర్జరీ చేయించుకుని, తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న. వెంకటగిరి యన్. టీవీ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ డి. రాజా మోహన్ బాబును సోమవారం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## గ్లామర్ లోకంలో ఉంటూనే ఆధ్యాత్మిక బాట పట్టిన 'కేజీఎఫ్' సుందరి శ్రీనిధి శెట్టి

**టాకీస్:** సినిమా రంగం అంటేనే రంగుల ప్రపంచం. నిరంతరం పబ్లిసిటీ, లేట్ నైట్ పార్టీలు, పబ్ ఈవెంట్లతో బిజీగా గడపడం ఇక్కడి సెలబ్రిటీల లైఫ్ స్టైల్. అయితే, వీటన్నింటికీ పూర్తి భిన్నంగా తనకంటూ ఒక ప్రత్యేకమైన దారిని ఎంచుకున్నారు ప్రముఖ నటి శ్రీనిధి శెట్టి. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఈ కన్నడ సౌందర్యరాశి, గ్లామర్ షోకి దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక చింతనలో మునిగితేలుతున్నారు.

### పుణ్యక్షేత్రాల వైపే మొగ్గు



ఇతర హీరోయిన్లలా పబ్ ఈవెంట్లలో మెరవడానికి శ్రీనిధి అస్సలు ఇష్టపడరు. దానికి బదులుగా మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో ఈశా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొంటూ తన భక్తిని చాటుకుంటారు. సెలబ్రిటీ హోదా ఉన్నప్పటికీ, ఆమె చూపించే సింప్లిసిటీ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. రంగుల ప్రపంచంలో ఉన్నప్పటికీ, వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచుకుంటూ, ప్రశాంతమైన జీవనం గడపడానికే ఆమె ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే పబ్‌లలో కంటే పుణ్యక్షేత్రాలలోనే ఆమె ఎక్కువగా దర్శనమిస్తుంటారు.

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుండి మోడలింగ్ వైపు..

శ్రీనిధి శెట్టి బ్యాక్‌గ్రౌండ్ పరిశీలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. మంగళూరుకు చెందిన ఈమె ఒక ఎలక్ట్రికల్ ఇంజినీర్. చదువు పూర్తి కాగానే ప్రముఖ ఐటీ సంస్థ 'యాక్సెంచర్'లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కూడా చేశారు. ఉద్యోగం చేస్తూనే మోడలింగ్‌పై ఉన్న ఆసక్తితో 2016లో 'మిస్ సూపర్ నేషనల్' టైటిల్ గెలుచుకున్నారు. ఈ ఘనత సాధించిన రెండో దక్షిణ భారతీయురాలిగా రికార్డు సృష్టించి, ఆ తర్వాత వెండితెరపై అడుగుపెట్టారు.

### లక్కీ హీరోయిన్.. అన్నీ హిట్లే

శ్రీనిధి శెట్టి కెరీర్‌లో తక్కువ సినిమాలు చేసినప్పటికీ, అవన్నీ భారీ విజయాలు సాధించడం విశేషం. దర్శకుడు ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' సినిమా కోసం ఆమెను ఎంపిక చేసినప్పుడు, అది ఈ స్థాయి సంచలనం సృష్టిస్తుందని ఎవరూ ఊహించలేదు. అందులో ఆమె పోషించిన 'రీనా దేశాయ్' పాత్రకు పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు లభించింది.

ఆ తర్వాత తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా' చిత్రంతో మెప్పించిన ఆమె, గత ఏడాది 'తెలుసు కదా' మూవీతో అలరించారు. ఇటీవల తెలుగులో వచ్చిన 'హిట్ 3' చిత్రంతో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుని ఇండస్ట్రీలో 'లక్కీ హీరోయిన్'గా దూసుకుపోతున్నారు.



## 'మా ఇంటి బంగారం' ప్రమోషన్స్‌లో కుందనపు బొమ్మలా మెరిసిన సమంత

**టాకీస్:** తెలుగు సినీ ప్రేక్షకులకు ఎంతగానో సుపరిచితురాలైన స్టార్ హీరోయిన్ సమంత, మరోసారి పక్కా తెలుగు లోగిళ్ల ఆడపడుచులా అలరించడానికి సిద్ధమయ్యారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఒకవైపు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉంటూనే, మరోవైపు సోషల్ మీడియా వేదికగా సంప్రదాయ కట్టుబొట్టుతో తెలుగుదనం ఉట్టిపడేలా కనిపిస్తూ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నారు సమంత.

### సోషల్ మీడియాను ఊపేస్తున్న సంప్రదాయ లుక్

తాజాగా సమంత కుందనపు బొమ్మలా ముస్తాబై, తన అందం మరియు అభినయంతో అభిమానులను మెస్మరైజ్ చేశారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకోగా, అవి ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో ఆమె కట్టుకున్న చీర, నగలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### తెలుగుదనం ఉట్టిపడేలా సమంత ముస్తాబు:

**చీరకట్టు:** చెక్స్‌తో డిజైన్ చేసిన లైట్ గ్రీన్ కలర్ శారీ, దానికి కాంబినేషన్‌గా వచ్చిన రెడ్ కలర్ బోర్డర్ సమంతకు మరింత నిండుదనాన్ని తెచ్చింది.

**బ్లౌజ్ & మేకప్:** చీర అంచుకు మ్యాచ్ అయ్యేలా రెడ్ కలర్ బ్లౌజ్ ధరించి, ఎంతో హుందాగా కనిపించారు.

**ఆభరణాలు:** చెవులకు అందమైన బుట్ట కమ్మలు, వాటికి జతగా ముత్యాలతో డిజైన్ చేసిన చెంపచారలు పెట్టుకుని పాతకాలపు అందాలను గుర్తుచేశారు.

**హెయిర్ స్టైల్:** జుట్టును ఒక సైడ్‌కు దువ్వి, తలలో మల్లెపూలు పెట్టుకుని అచ్చమైన తెలుగు ఆడపిల్లలా ముస్తాబయ్యారు.

సమంత షేర్ చేసిన ఈ సంప్రదాయ ఫోటోలు చూసి ఫిదా అవుతున్న అభిమానులు.. "మా కళ్ల ముందుకు అచ్చమైన కుందనపు బొమ్మ వచ్చి నిలిచింది" అంటూ సామాజిక మాధ్యమాల్లో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. జూన్ 19న విడుదల కానున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఈ లుక్ మరింత పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేస్తోంది.

## జిమ్‌లో చెమటోడుస్తున్న బిగ్ బాస్ బ్యూటీ 'దివి'

**టాకీస్:** పాపులర్ రియాలిటీ షో 'బిగ్ బాస్' ద్వారా తెలుగు ప్రేక్షకులకు, ముఖ్యంగా యూత్‌కు బాగా కనెక్ట్ అయిన బ్యూటీ దివి వాద్యా. తన క్యూట్ లుక్స్, పొడవాటి విగ్రహంతో సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఈ భామ.. రెగ్యులర్ గా ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులతో టచ్‌లో ఉంటుంది. అయితే, తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్న ఒక వర్కౌట్ ఫోటో ప్రస్తుతం నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది.

### పక్కా జిమ్ ఫ్రీక్‌లా దివి

ఈ వైరల్ ఫోటోలో దివి బ్లాక్ స్పోర్ట్స్ బ్రా, పింక్ ట్రాక్ ప్యాంట్ వేసుకుని పక్కా జిమ్ ఫ్రీక్‌లా కనిపిస్తోంది. ఇక్కడ నెటిజన్లను ఆకట్టుకుంటోంది ఆమె డ్రెస్సింగ్ స్టైల్ కంటే, ఆమె మెయింటైన్ చేస్తున్న సాలిడ్ ఫిట్నెస్సే. కఠినమైన వర్కౌట్స్ పూర్తి చేసిన తర్వాత దిగిన 'పోస్ట్ వర్కౌట్' పిక్‌లా ఇది కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె నడుము భాగంలో స్పష్టంగా కనిపిస్తున్న యాబ్స్ చూస్తే, ఫిట్నెస్ కోసం ఆమె ఎంతలా డెడికేట్ అయిందో ఇట్టే అర్థమవుతోంది.

**యాబ్స్ చూసి ఫిదా అవుతున్న నెటిజన్లు**

### గ్లామర్ కంటే ఫిట్నెస్‌కే ఓటు!

సాధారణంగా హీరోయిన్లు అనగానే కేవలం గ్లామర్ షో చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. కానీ దివి మాత్రం కేవలం స్కిన్ షోకి పరిమితం కాకుండా, కష్టపడి తన బాడీని టోన్డ్‌గా మార్చుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఈ లుక్ నిరూపిస్తోంది. రెగ్యులర్ జిమ్ సెషన్స్, హై ఇంటెన్సిటీ వర్కౌట్స్ లాంటివి పక్కాగా చేస్తే తప్ప ఇలాంటి పర్ఫెక్ట్ ఫిజిక్ సాధ్యం కాదని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ముఖంపై ఎలాంటి మేకప్ లేకుండా, వర్కౌట్ తర్వాత వచ్చిన చెమటతో చాలా రా అండ్ నేచురల్ వైబ్స్ ఇస్తోంది దివి. ఆమె ఎక్స్‌ప్రెషన్‌లోనూ ఆ ఇంటెన్సిటీ క్లియర్‌గా తెలుస్తోంది. ఫిట్నెస్ లవర్స్‌కు ఒక బెస్ట్ మోటివేషన్‌లా నిలుస్తున్న ఈ స్పెషల్ ఫోటో.. ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో వైరల్‌గా మారింది.





## యూఎస్-ఇరాన్ శాంతి ఒప్పందం.. దూసుకుపోయిన సెన్సెక్స్

**ముంబై:** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో సోమవారం భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు వెలువడటంతో మదుపరులు కొనుగోళ్ల వైపు మొగ్గు చూపారు. ఫలితంగా బీఎస్‌ఈ సెన్సెక్స్ 736 పాయింట్లు (0.97 శాతం) మేర ఎగబాకగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం గణనీయమైన లాభాలను నమోదు చేసింది.

- అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంపై సానుకూల సంకేతాలు
- భారత స్టాక్ మార్కెట్లలో భారీ లాభాలు, 736 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- కుప్పకూలిన ముడి చమురు ధరలు, భారత్‌కు పెద్ద ఊరట
- కాల్పుల విరమణ, హర్మూజ్ జలసంధి తెరిచేందుకు ఇరు దేశాల అంగీకారం
- శుక్రవారం నాడు స్విట్జర్లాండ్‌లో ఒప్పందంపై అధికారిక సంతకాలు

గత నాలుగు నెలలుగా కొనసాగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు సద్దుమణిగే సూచనలు కనిపిస్తుండటంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి ప్రారంభించేందుకు, ఇరాన్ నౌకాశ్రయాలపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసేందుకు ఇరు దేశాల మధ్య ప్రాథమిక అవగాహన కుదిరినట్లు వార్తలు వచ్చాయి.

ఇరాన్‌తో ఒప్పందం ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు. ఇంధన దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్ వంటి దేశాలకు ఈ పరిణామం పెద్ద ఊరటనిచ్చే అంశం. చమురు ధరలు తగ్గుదల వల్ల ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చి, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ శాంతి ఒప్పందంపై స్విట్జర్లాండ్‌లో శుక్రవారం అధికారికంగా సంతకాలు జరగనున్నాయి. అయితే, ఇరాన్ అణు కార్యక్రమం వంటి కీలక అంశాలపై రానున్న 60 రోజుల్లో తదుపరి చర్చలు కొనసాగనున్నాయి.

కాగా, ఈ ఒప్పందంలోని కొన్ని నిబంధనలను ఇజ్రాయెల్ వ్యతిరేకించడం గమనార్హం. ఏదేమైనప్పటికీ, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడం ప్రపంచ ఆర్థిక విపణికి సానుకూల పరిణామంగా మారింది.

# సూపర్ ఓవర్‌లో భారత్-ఏ ఓటమి...


- త్రైపాక్షిక సిరీస్‌లో భారత్-ఏపై శ్రీలంక-ఏ విజయం
- స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్‌కు చేరిన మ్యాచ్
- సూపర్ ఓవర్‌లో శ్రీలంకదే పైచేయి
- పిచ్‌పై పరుగెత్తినందుకు భారత్‌కు 10 పరుగుల పెనాల్టీ
- ఫైనల్ చేరాలంటే ఆఫ్ఘనిస్థాన్‌పై తప్పక గెలవాల్సిన పరిస్థితి

శ్రీలంక-ఏతో జరిగిన ఉత్కంఠభరిత వన్డే మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమి పాలైంది. అయితే, ఈ మ్యాచ్ ఫలితం కంటే ఎక్కువగా అంపైర్ల వివాదాస్పద నిర్ణయాలు, ఇరుజట్ల ఆటగాళ్ల మధ్య చోటుచేసుకున్న తీవ్ర వాగ్వాదాలు, ఉద్రిక్తతలు చర్చనీయాంశంగా మారాయి. డంబుల్లా వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఏ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో శ్రీలంక-ఏ కూడా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి సరిగ్గా 265 పరుగులు చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది.

దీంతో ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించారు. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక-ఏ 16 పరుగులు చేయగా, భారత జట్టు 9 పరుగులు మాత్రమే చేసి 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. శ్రీలంక బౌలర్ కుగతాస్ మతులన్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు విజయాన్ని అందించాడు.

అంతకుముందు, భారత జట్టు ఒక దశలో 143 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో సూర్యాన్ష్ షెడ్గే (72), విప్రజ్ నిగమ్ (51) ఎనిమిదో వికెట్‌కు 104 పరుగులు జోడించి జట్టును ఆదుకున్నారు. అయితే, నిగమ్ రెండుసార్లు పిచ్‌పై పరుగెత్తినందుకు అంపైర్లు భారత్‌కు 10 పరుగుల పెనాల్టీ విధించడం జట్టుకు నష్టం చేకూర్చింది. శ్రీలంక ఛేదనలో సదీర సమరవిక్రమ (93) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. ఫైనల్ చేరాలంటే బుధవారం ఆఫ్ఘనిస్థాన్-ఏతో జరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంది.





## శ్రీలంక ఆటగాళ్లతో వైభవ్ సూర్యవంశీ వాగ్వాదం

- సూపర్ ఓవర్‌లో తేలిన మ్యాచ్ ఫలితం అనంతరం లంక ఆటగాళ్లతో వైభవ్ సూర్యవంశీ వాగ్వాదం
- పరస్పరం తోసుకున్న శ్రీలంక ఆటగాళ్లు, సూర్యవంశీ
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఘర్షణ వీడియోలు

శ్రీలంక-'ఏ' జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత పోరులో భారత్-'ఏ' జట్టు సూపర్ ఓవర్‌లో పరాజయం పాలైంది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే కూడా ముగింపు అనంతరం చోటుచేసుకున్న పరిణామాలే ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భారత యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ శ్రీలంక ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగడంతో పాటు తోపులాట జరగడం తీవ్ర కలకలం సృష్టించింది.

సూపర్ ఓవర్‌లో శ్రీలంక-'ఏ' 16 పరుగులు సాధించగా, భారత్-'ఏ' 9 పరుగులకే పరిమితమై ఓటమిని చవిచూసింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆటగాళ్లు మైదానాన్ని వీడుతున్న తరుణంలో వైభవ్ సూర్యవంశీకి, శ్రీలంక ఆటగాళ్లకు మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన వైభవ్ ప్రత్యర్థి ఆటగాడిని తోయడంతో గందరగోళం నెలకొంది. వెంటనే సహచర ఆటగాళ్లు, మ్యాచ్ అధికారులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుతంగా రాణించి వెలుగులోకి వచ్చిన వైభవ్, మైదానంలో ఇలా దూకుడుగా ప్రవర్తించడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వివాదంపై మ్యాచ్ అధికారులు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో 1-2తో వెనుకబడిన భారత్-'ఏ' జట్టు, ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే ఆఫ్ఘనిస్థాన్-'ఏ' జట్టుతో జరగనున్న తదుపరి పోరులో తప్పక విజయం సాధించాల్సి ఉంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341